చెత్తరహిత పట్టణ దిశగా


అడుగులు

- జీహెచ్ఎంసీ బాటలో భువనగిరి మునిసిపాలిటీ ప్రణాళికలు
- ఇంటింటా చెత్త సేకరణను ప్రైవేటీకరించేందుకు మునిసిపాలిటీ రంగం సిద్ధం
- రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ జారీ
- చెత్త సేకరణకు ఇంటికి రూ.40 చెల్లించాల్సిందే..

6



epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి
భువనగిరి
20
శుక్రవారం ● 11 ఆగస్టు 2017



e - పాలనేదీ..?

పంచాయతీల్లో అందని ఆన్‌లైన్ పౌర సేవలు

జిల్లాలో 128 క్లస్టర్లు.. 23 మందే ఆపరేటర్లు

మండల కేంద్రాల్లో నివేదికల నమోదుకే పరిమితం

7

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

మారుమూల గ్రామాల్లో పౌరులకు సులభంగా పౌర సేవలు అందించడం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-పంచాయతీ పాలన అమలుకు నోచుకోవడం లేదు. జిల్లాలోని పంచాయతీల్లో ఎక్కడ కూడా ఆన్‌లైన్ పౌరసేవలు అందుబాటులోకి రాలేదు. గ్రామ పంచాయతీల్లో వివిధ అనుమతులు, ధ్రువీకరణలు, అభివృద్ధి ప్రణాళికలు, ఆదాయ, వ్యయాల వివరాలతో పాటు ప్రతి పాలనా వ్యవహారాలు ఈ-పంచాయతీ వ్యవస్థ ద్వారా ఆన్‌లైన్‌లో అమలు జరగాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాయి. ఇందుకోసం జిల్లాలోని 16 మండలాల్లోని 334 గ్రామపంచాయతీలను పాలనా సౌలభ్యం కోసం 128 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌కు కంప్యూటర్లను సమకూర్చిన ప్రభుత్వం విధులు నిర్వహించడానికి అన్ని చోట్ల ఆపరేటర్లను మాత్రం నియమించలేదు. దీంతో కొన్ని పంచాయతీల్లో కంప్యూటర్లు మూలనపడుతున్నాయి.



ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని గ్రామపంచాయతీలన్నింటినీ ఈ-పంచాయతీలుగా మారుస్తాం. అన్ని గ్రామపంచాయతీ, క్లస్టర్ల లోనూ ఈ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. పౌరసేవలన్నీ ఆన్‌లైన్‌లోనే అందజేయాలి

- మే 1న జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో మంత్రి కేటీఆర్





నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్ పరికరాలు




వలిగొండ మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం

యాదాద్రి కొండ పైనుంచి

జారిన బండ రాళ్లు

కందకంలో పడడంతో తప్పిన ప్రమాదం



కొండపై నుంచి జారి కందకంలో పడ్డ బండ రాళ్లు (వృత్తంలో)

8



కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో...

ప్రత్యేక వైద్యం

8

- స్పెషలిస్టు డాక్టర్లతో వైద్య సేవలు
- పీజీ వైద్య విద్యార్థుల తప్పనిసరి సేవల వినియోగం
- మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో సేవలకు రెట్టింపు వేతనం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు, దేవరకొండ ఎంపిక

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)


ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్య సేవలు అందించే దిశలో ప్రత్యేక కార్యక్రమాలు ముమ్మరమయ్యాయి. వైద్య విధానపరిషత్తు నిర్వహణలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో ప్రత్యేక వైద్య నిపుణులను నియమించి మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు పూర్తిచేసింది. దీని కోసం ప్రభుత్వం పీజీ వైద్య విద్యను పూర్తిచేసిన స్పెషలిస్టు వైద్యులను తప్పనిసరి నిబంధనల ప్రకారం నియామకం చేశారు.



ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



ధర్మారంలో పూజలు చేస్తున్న మందుల సామేలు

అడ్డగూడూరు: మండలంలోని చిర్రగూడూరు, ధర్మారం గ్రామాల్లో గురువారం ప్రజలు బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు చేసి, డప్పుచప్పుళ్లతో తీసుకెళ్లి ముత్యాలమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. ధర్మారంలో జరిగిన బోనాల పండుగలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ పాల్గొని ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మందుల విజయకృష్ణ, ఉప సర్పంచ్ కె.వెంకన్న, నాయకులు పాల్గొన్నారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రజలంతా వనభోజనాలకు వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులతో ఆనందంగా గడిపారు.

బీఎస్పీతోనే బహుజనులకు విముక్తి

మోత్కూరు: బీఎస్పీతోనే బహుజనులకు విముక్తి లభిస్తుందని ఆ పార్టీ యాదాద్రిభువనగిరి జిల్లా ఇన్‌చార్జి కొండమడుగు రాజు అన్నారు. గురువారం విశ్రాంతి భవనంలో జరిగిన మోత్కూరు, అడ్డగూడూరు మండలాల బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని కార్యకర్తలను కోరారు. మహాత్మా జ్యోతి రావుపూలే ఆలోచన, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సిద్ధాంతం, కాన్షీరాం ఆలోచనతో కార్యకర్తలు పని చేయాలన్నారు. బహుజనులు ఏకమై ఓటు ద్వారానే రాజ్యా.ధికారం సాధించాలన్నారు. కొంగరి బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రధా నకార్యదర్శి కొంపెల్లి రాజు, మండల అధ్యక్షుడు సూరారం భాస్కర్, పల్లె లిం గస్వామి, బి.మహేష్, ఎన్.సురేష్, కె.నవీన్, కె.అజయ్, సుధీర్, గణేష్, నవీన్, మధు, రాఘవ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అశ్రునయనాలతో శ్రావ్య అంత్యక్రియలు

వలిగొండ: మండల కేంద్రానికి చెందిన పబ్బు వెంకటేశం కుమార్తె శ్రావ్య (16) అంత్య క్రియలు గురువారం స్వగ్రామంలో బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల అశ్రునయనాల మధ్య జరిగింది. హైదరాబాద్‌లోని బండ్లగూడలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ గ్రూప్ చదువుతుంది. హాస్టల్ గదిలో శ్రావ్య ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విధితమే. బాత్‌రూం శుభ్రం చేయడానికి వచ్చిన స్కావెంజర్ చూసి సంబంధిత సిబ్బందికి తెలియజేశారు. కళాశాల సిబ్బంది శ్రావ్య ఆత్మహత్య సంఘటనను గుర్తించి హాస్టల్ భవనంలోని విద్యార్థులు వెళ్లే మార్గం ద్వారా కాకుండ వేరే మార్గం ద్వారా శ్రావ్యను పై నుంచి కిందకు తీసుకొచ్చారు. నారాయణ హాస్టల్ భవనం వద్దకు అంబులెన్స్ చేరగానే ఓ విద్యార్థినీ బాత్‌రూంలో పడిందని కళాశాలలో ప్రచారం జరిగింది. శ్రావ్య తండ్రి వెంకటేశం ఫీజు కట్టడానికి కౌంటర్ వద్ద వేచి ఉన్నాడు. విద్యార్థి కిందపడ్డ సమాచారాన్ని తెలుసుకొని అంబులెన్స్ వద్దకు వచ్చి చూడగా కిందపడింది మా అమ్మాయేనని గుర్తు పట్టాడు. శ్రావ్యను ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. దీంతో కళ్లముందే కూతురు చనిపోవడంతో వెంకటేశం కన్నీరుమున్నీరుగా విలపించాడు. తమ కుమార్తె మృతికి కళాశాల యాజమాన్యమే కారణమని, వేధింపుల వల్లనే శ్రావ్య మృతి చెందిందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆసుపత్రి ముందు విద్యార్థి సంఘం నాయకులు, తల్లిదండ్రులు ఆందోళన చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధ్యుల పై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన విరమించారు. గురువారం ఉదయం శ్రావ్య మృతదేహానికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వెంకటేశం ఇంటి వద్ద పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, బంధువులు, మిత్రులు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యాంతం అయ్యారు. గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు, తదితరులు శ్రావ్య మృతదేహం పై పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రావ్య 10వ తరగతిలో 9.3జీపీఏ పాయింట్లు సా . దించిన చురుకైన విద్యార్థిని ఆత్మహత్య కారణమైన నారాయణ కళాశాల పై ప్రభుత్వం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు మేధావులు, విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.



శ్రావ్య మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు

సీపీఎస్ విధానం రద్దు చేయాలని ధర్నా



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఉపాధ్యాయలు

మోత్కూరు: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పింఛన్ ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని అన్నారు. ఉద్యోగుల ఆర్థిక భద్రతకు విఘాతం కలిగించే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టి.ఉప్పలయ్య, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.హన్మంతు, ఎం.సోమయ్య, జి.సత్యనారాయణ, డి.కైలాసం, బి.శీనివాస్, రామకృష్ణ, నరేష్, యాదగిరి, సుధారాణి, శ్రీదేవి, సత్యవతి, నవత తదితరులు పాల్గొన్నారు.

మూసీలో వరదతో నిలిచిన బ్రిడ్జి నిర్మాణ పనులు



నీటిలో మునిగిన పిల్లర్లు

అడ్డగూడూరు: మండలంలోని మానాయకుంట, శాలిగౌరారం మండలం గురజాల గ్రామాల మధ్య మూసీనదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు భారీ వర్షం కారణంగా నిలిచిపోయాయి. రెండు రోజులుగా హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురు స్తున్న భారీ వర్షాలతో మూసీ నదిలో నీటి ప్రవాహం బాగా పెరగడంతో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆకంటం ఏర్పడింది. మూసీలో నీటి ప్రవాహం తగ్గిన తర్వాత పనులు చేపడతామని కాంట్రాక్టర్ తెలిపారు.

పిల్లల ఆరోగ్యవంతమైన జీవనానికి కృషి చేయాలి: ఎంపీపీ

మోత్కూరు: పిల్లల ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ ఓర్సు లక్ష్మీ పురుషోత్తం కోరారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, వైద్యాధికారి వంశీకృష్ణ, సోమయ్య పాల్గొన్నారు.

అడ్డగూడూరు: పిల్లల్లో నులి పురుగుల నిర్మూల నకు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని మంగమ్మగూడెం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రూప, వై.ఇందిర, రామచంద్రయ్య, ఎలిజబెత్, రేణుక, సునీత పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ లక్ష్మీ

ఇసుక లారీ సీజ్

నాగారం: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇసుకను తరలిస్తున్న లారీని సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రంలో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ జహంగీర్, కానిస్టేబుళ్లు సతీష్, రషీద్, వీరన్న ఉన్నారు.

ప్రమాదకరంగా మారిన కల్వర్టులపై రంధ్రాలు



ధర్మారం వద్ద కల్వర్టుపై పడిన రంధ్రం

అడ్డగూడూరు: మండలంలోని ధర్మారం- లక్ష్మీదేవికాల్వ గ్రామాల మధ్య బీటీ రోడ్డులో కల్వర్టులపై రంధ్రాలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షా లకు కల్వర్టుల్లో నీరు ప్రవహించడంతో ఆ రంధ్రాలు మ రింత పెద్దగా మారి ప్రమాదకరంగా ఉన్నాయి. బుధవారం రాత్రి ధర్మారం గ్రామ సమీ పంలో కల్వర్టుపై ఉన్న రంధ్రంలో ద్విచక్ర వాహనంపై వెళ్తు ఇద్దరు కింద పడి గాయపడ్డారు. కల్వర్టులు శిథిలావస్థకు చేరడంతో నీరు ప్రవహించడం లేదని ప్రజలు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టులను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

స్వయం సహాయక సంఘాల బలోపేతానికి స్త్రీనిధి రుణాలు

ఆలేరు : స్వయం సహాయక సంఘాల పొదుపు సంఘాల బలోపేతానికి ప్రభుత్వం స్త్రీనిధి బ్యాంకు రుణాలు అందిస్తుందని జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ అన్నారు. స్త్రీనిధి బ్యాంకు రుణం స్కీంపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, వీవోఏలతో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. స్త్రీనిధి రుణాల ద్వారా సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. మండలానికి 600 పాడి గేదెల యూనిట్లు మంజూరు కాగా ఒక్కో యూనిట్‌కు రూ. 50వేలు స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాలు అందించనున్నట్లు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న దోర్భల ప్రభాకరశర్మ

ప్రపంచవ్యాప్తంగా సంస్కృతానికి ఖ్యాతి

● దోర్భల ప్రభాకరశర్మ

యాదాద్రి టౌన్ : ప్రపంచవ్యాప్తంగా సంస్కృత భాషకు ఎంతో వైశిష్ట్యం, ఖ్యాతి ఉందని సంస్కృత భాషా ప్రచార సమితి అధ్యక్షుడు దోర్భల ప్రభాకరశర్మ, ఈవో గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి అన్నారు. కొండపైన సంస్కృత విద్యాపీఠం కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సంస్కృత భారతీయ భాషా సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. సంస్కృత భాష వైశిష్యాన్ని వారు వివరించారు. యాదాద్రి దేవస్థానంలో సంస్కృత భాష అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. 1952లో స్థాపించిన కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత పదవులు పొందారన్నారు. వైస్ ఛాన్స్‌లర్స్, ప్రొఫెసర్లు, పండితులను అందించిన ఘనత యాదాద్రి సంస్కృత విద్యాపీఠానికే ఉందన్నారు. సంస్కృత భాష నేర్చుకోవాలనే అభిలాష ఉన్నవారికి కళాశాలలో ఉచితంగా సంస్కృత విద్యాబోధన చేయనున్నట్టు తెలిపారు. సహాయ కార్యనిర్వహణాధికారి దోర్భల భాస్కరశర్మ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో విద్యాపీఠం విశ్రాంత ప్రధానాచార్యులు దరూరి రామానుజాచార్యులు, సిద్ధాంతి గౌరిభట్ల సత్యానారాయణశర్మ, పృవేక్షకులు డి సురెందర్, ఉమేశ్‌త్రివేది, పురోహితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్విన్‌కుమార్, సిబ్బంది కృష్ణమూర్తి, ఉపేందర్, ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

యాదాద్రి రూరల్ : స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో గురువారం 7232మంది పిల్లలకు నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు డాక్టర్ రామయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్వీఎన్ కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్, డైరెక్టర్ మాధవి, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్ మృతికి సంతాపం

యాదాద్రి టౌన్ : యాదాద్రి దేవస్థానంలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వడ్త్యా హనుమంతునాయక్‌కు ఆలయ ఉద్యోగులు గురువారం సంతాపం తెలిపారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. రోడ్డు ప్రమాదం దురదృష్టవశాత్తు జరిగిందేనని, దేవస్థాన అధికారులకు ఎలాంటి సంబంధం లేదని, సంఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వడ్త్యా హనుమంతునాయక్ మృతి దురదృష్టకరమని ఆలయ ఉద్యోగులు పేర్కొన్నారు. కొండపైన దేవస్థాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమంతు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

18నుంచి గ్రామసభలు

రాజాపేట : మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఈ నెల 18నుంచి 31వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రేవతమ్మ తెలిపారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు గ్రామసభలు నిర్వహించి రుణాల కోసం అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు.

సీపీఎస్‌పై నిరసనల వెల్లువ

తుర్కపల్లి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల కుటుంబాల భద్రతను ఆగమ్యగోచరం చేస్తూ ఆందోళనకు గురిచేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశా రు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జైనుల్లాఎద్దీన్, సోమ య్య, శ్రీశైలం, మహేష్, శశికాంత్, సుజాత, నర్సయ్య, రాంబాబు, రవీందర్, విజయ్, పరశురాములు, ఉమారెడ్డి పాల్గొన్నారు.


బొమ్మలరామారం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

యాదాద్రి రూరల్ : ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు తహశీల్దార్ రామకృష్ణకు గురువారం వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు శ్రీధర్, రామకృష్ణ, అంజయ్య, రమేష్, విష్ణువర్ధన్, రాములు, వెంకన్న, కమలాకర్, శ్రీనివాస్, కె సంతోష్, శంకర్, చిరంజీవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ మండల ఉపాధ్యాయులు గురువారం తహశీల్దార్ జయమ్మకు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉన్నారు.



తుర్కపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదట నిరసన

మోటకొండూర్ : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు శ్రీధర్, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు విశ్వరూపం, పీఆర్‌టీయు మండల నాయకులు వినోద్‌కుమార్, రమాదేవి, బాలసుబ్రహ్మణ్యం, పద్మావతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్సీ

తుర్కపల్లి : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి తన కోటా నిధుల నుంచి రూ.5లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎమ్మెల్సీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాల్వ నిర్మాణ పనుల్లో భూములు కోల్పోయిన రైతులకు నాలుగేళ్లయినా ఇంకా పరిహారం అందలేదని స్థానిక నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్, ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పలుగుల ఉమారాణి, సర్పంచ్ అంగడి నవనీత, కో ఆప్షన్ ఎండీ.యాకూబ్, ఎంపీటీసీలు తలారి శ్రీను, బానోతు అరుణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, నాయకులు పడాల చంద్రం, నర్సింహులు, అకుల దేవయ్య, హనుమంతరావు, బాలనర్సింహ, రాజయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.


సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ

టీఆర్ఎస్వీ గ్రామ కమిటీ ఎన్నిక

యాదాద్రి రూరల్ : మండలంలోని మహబూబ్‌పేట టీఆర్ఎస్వీ గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లెపాటి శివసాయి, ఉపాధ్యక్షులుగా వినయ్, రమేష్, ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా భానుకుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమం లో సంఘం మండల అధ్యక్షుడు గోపగాని ప్రసాద్‌గౌడ్, నాయకులు మల్లేశం, శివప్రసాద్, శ్రీకాంత్, శ్రవణ్, ఉదయ్, మనీష్, దినేష్, భరత్, మహేష్, సాయిబాబు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు అర్హులకందేలా చూడాలి


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాథ్‌గౌడ్

తుర్కపల్లి : ప్రభుత్వం పంపిణీ చేయనున్న బతుకమ్మ చీరలు అర్హులందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన హరితహారంతో పాటు పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హరితహారం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా గేదెలు కొనుగోలు చేసుకోవడానికి ప్రభుత్వం 600యూనిట్లను మంజూరు చేసిందరని సంఘంలో ఒక్కోక్క సభ్యురాలికి రూ.50వేల ఇస్తారన్నారు. బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లిస్తున్న సంఘాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ యూనిట్ల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పలుగుల ఉమారాణి, ఎంపీటీసీలు తలారి శ్రీను, బానోతు అరుణ, వెటర్నరీ డాక్టర్ ఏపీఎం యాదగిరి, సర్పంచ్‌లు గోనె ప్రకాశ్, అంగడి నవనీత, వెంకట్‌రెడ్డి, ఎడ్ల నీరజ, గోనె స్వరూప, ఎనాల చైతన్య పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం నేతాజీ

ఆలేరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి తరానికి ఆదర్శమని మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ.ఖాదర్ అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి 75ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాఘవా స్వచ్ఛంద సేవా సమితి గురువారం పట్టణంలోని సుభాష్‌నగర్‌లో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నేతాజీ సాహసం, వీరత్వం, దేశభక్తి, సమయస్ఫూర్తి , దృఢ సంకల్పం నేటికీ మరువలేనివని కొనియాడారు. ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకుని దేశ రక్షణకు పాటుపడాలని హితవు పలికారు. కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పులి పలుపుల మహేశ్, న్యూ మెగా సుభాష్ యూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూల శ్రవణ్, ఎర్ర ప్రశాంత్, తెలంగాణ ఆర్టీఐ ఫోరం జిల్లా అధ్యక్షుడు కుర్షిద్ పాష, సభ్యులు సాయి బాబా, మల్లారెడ్డి, పూర్ణచందర్, రాంనర్సయ్య, మహేశ్, ఉపేంద్రచారి, మేకల నరేశ్, రాజు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ28, సొరకాయ30, టమాట40, చిక్కుడు46, క్యాప్సికం46, మిర్చి(సన్న)48, మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ24, బెండ24, దొండ30, పొట్లకాయ30, చామగడ్డ30, బీర36, కాకర36, ఆలుగడ్డ16, వంకాయ24, బీట్‌రూట్25, గోకర30, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-18, ఎర్రవి-18.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

మన ఊరు మన బాధ్యతలో పాల్గొనాలి

బీబీనగర్ : ఈనెల 12న అంతర్జాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి సారథ్యంలో నియోజకవర్గ స్థాయిలో చేపట్టబోతున్న మన ఊరు మన బాధ్యత శ్రమదానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా పాల్గొనాలని యువ తెలంగాణ మండల కన్వీనర్ చింతల లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. మండలంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 62 గ్రామాలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్న శ్రమదానంలో మురికి కాల్వలు, గుంతల రోడ్లను పూడ్చివేయడం , పరిసరాలను శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు.


రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న అనిల్‌కుమార్‌రెడ్డి

ఆధ్యాత్మికతతోనే శాంతి సామరస్యం

భువనగిరి రూరల్ : ఆధ్యాత్మికత, దైవభక్తితోనే సమాజంలో శాంతి సామరస్యాలు నెలకొంటాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని వడాయిగూడెం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దైవ చింతనను అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట పెద్ద స్వామి, ఉప సర్పంచ్ నీల ఓం ప్రకాశ్ గౌడ్, నాయకులు బీసుకుంట్ల సత్యనారాయణ, శెట్టి యాదగిరి, తాడూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

భువనగిరి కలెక్టరేట్ : ఎస్సీ వర్గీకరణ కోసం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ అనితారామచంద్రన్‌కు అందించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు చంద్రస్వామి మాదిగ, సీనియర్ నాయకులు మంద శంకర్ మాదిగ, దర్గాయి హరిప్రసాద్, బండారి శివశంకర్ మాదిగ, పరుశురాములు, ఎస్ శంకర్, దానయ్య, దేవేందర్, నరేశ్, అశోక్, మహేశ్, మధు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం

భువనగిరి టౌన్ : రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి గుజ్జ రమేశ్ అన్నారు. గురువారం భువనగిరిలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు క ల్పించాలన్నారు. బీసీలకు న్యాయం జరిగేవరకు సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో నాయకులు కూనూర్ నర్సింహ్మాగౌడ్, పండుగ ప్రభాకర్, రత్నపురం పద్మ, రావుల రాజు, రేష్మా, దూసరి స్వామి, ఎనబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీగా గుర్తించాలి

భువనగిరి కలెక్టరేట్ : మండలంలోని రావిపహాడ్ తండాను గ్రామ పంచాయతీగా గుర్తించాలని కోరుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేసీ రవినాయక్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 జనాభా కలిగిన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తిస్తామని చెప్పిన పాలకులు 800 జనాభా కలిగిన రావిపహాడ్ తండాను గ్రామ పంచాయతీగా ఎందుకు గుర్తించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కలెక్టర్ జోక్యం చేసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. వినతి పత్రం అందచేసిన వారిలో ఎల్ హెచ్ పీ ఎస్ జిల్లా ఇంచార్జి బానోతు శంకర్ నాయక్, జిల్లా నాయకులు మహేశ్ నాయక్, నర్సింహ నాయక్, లింగా నాయక్, భాస్కర్ నాయక్, రాజేందర్ నాయక్, శంకర్ నాయక్ ఉన్నారు.


వినతి పత్రం అందిస్తున్న నాయకులు

నిబంధనల సవరణ



● ఆస్తి పన్ను చెల్లింపు ఆధారంగా కనెక్షన్ మంజూరు ● రూపాయి నల్లా కనెక్షన్‌కు తొలగిన ప్రధాన అడ్డంకి

మునిసిపాలిటీలో రూపాయి నల్లా కనెక్షన్‌కు ప్రధాన అడ్డంకి తొలగింది. గతంలో ఇంటి యజమాని పేరిట మాత్రమే నల్లా కనెక్షన్ మంజూరు చేసేవారు. దీంతో చాలా ఇబ్బందులు ఏర్పడేవి. పథకాన్ని వేగవంతం చేసేందుకు ప్రస్తుత నిబంధనలను సవరించారు. ఇంటి యజమాని పేరుతో నిమిత్తం లేకుండా ఆస్తిపన్ను మదింపు జరిగిన ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. లక్ష్య సాధనకు వార్డుల వారీగా మునిసిపల్ సిబ్బందిని ఇన్‌చార్జులుగా నియమించారు.

- భువనగిరి టౌన్

రూపాయి నల్లా కనెక్షన్..

మిషన్ భగీరథలో భాగంగా మునిసిపాలిటీలో ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు ప్రభుత్వం రూ.2.15 కోట్లు మంజూరు చేసింది. అందులో భాగంగా నల్లా కనెక్షన్ లేని ప్రతీ ఇంటికి కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించారు. దరఖాస్తు ఆధారంగా ఉచితంగా నల్లా కనెక్షన్ను బిగిస్తారు. అవసరమైతే ప్రధాన పైపులైను నుంచి ఆ ఇంటి వరకు పైపులైన్ నిర్మించి నల్లా కనెక్షన్ ఇస్తారు. ఇందుకు దరఖాస్తుదారుడు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం ఉండదు అంతా ఉచితమే. నెలవారీ బిల్లు మాత్రం చెల్లించాలి. అయితే ఇందుకోసం పట్టణంలో సుమారుగా 800పైగా దరఖాస్తులు రాగా ఇప్పటివరకు కేవలం 80కనెక్షన్లను మాత్రమే ఇచ్చారు. వివిధ కారణాలతో రికార్డుల ప్రకారం ఇంటి యజమాని ఒకరైతే దరఖాస్తుదారుడి పేరు మరొకటి ఉండడంతో నల్లా కనెక్షన్ మంజూరు ప్రధాన అడ్డంకిగా ఉండేది. తాజాగా ఆ నిబంధనను సవరించి ఆస్తిపన్ను చెల్లింపు ఆధారం కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయించడంతో రూపాయి నల్లా కనెక్షన్ పథకం ఊపందుకోనుంది. అర్బన్‌కాలనీ, తారకరామానగర్, శృతినగర్, పెంటాజీనగర్, జక్కయ్యనగర్ తదితర ప్రాంతాల వారికి దీర్ఘకాలికంగా ఉన్న నల్లా కనెక్షన్ సమస్య తీరనుంది.

ప్రస్తుతం..

మునిసిపల్ పరిధిలో సుమారు 11,500 గృహాలు ఉన్నాయి. సుమారు 7800నల్లా కనెక్షన్‌లు ఉన్నాయి. రోజువారీగా 5ఎంఎల్‌డీ నీటి సరఫరా జరుగుతోంది. నెలవారీగా నీటి బిల్లు డిమాండ్ రూ.8లక్షలు ఉండగా పెండింగ్ బిల్లు రూపకంలో సుమారు రూ.50లక్షలు పేరుకుపోయాయి. తాజా నిర్ణయంతో నల్లా కనెక్షన్ సంఖ్య పెరగనుంది.

అందరికీ తాగు నీరందించడమే లక్ష్యం



పట్టణంలోని ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్, అందరికీ తాగు నీరందించే లక్ష్యంతో ఉన్నతాధికారుల సూచనతో నిబంధనలను సవరించాం. నల్లా కనెక్షన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాం. బీపీఎల్ పరిధిలోని నల్లా కనెక్షన్ లేని ప్రతి కుటుంబం రూపాయి నల్లా కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.

- జి.వేణుగోపాల్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్

ఘనంగా ఎమ్మెల్యే పైళ్ల జన్మదిన వేడుకలు


బీబీనగర్ : పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ప్రణీత

బీబీనగర్ : టీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎంపీపీ గోలి ప్రణీత పింగల్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లింగయ్య గౌడ్, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎరుకలి సుధాకర్ గౌడ్, బొక్క జైపాల్‌రెడ్డి, సతీష్ గౌడ్, మంగ అశోక్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చందుపట్ల గ్రామంలో కేక్‌ను కట్ చేసారు. అదే విధంగా తుక్కాపురంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ అమరేందర్‌గౌడ్, ఎంపీపీ టి.వెంకటేశ్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్లు ఎ.సత్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి టౌన్ : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. టీఆర్‌ఎస్ నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కేక్ కట్ చేశారు. ఆసుపత్రుల్లో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, ఎంపిపి తోటకూరి వెంకటేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పంతులునాయక్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు పలువురి వితరణ


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న దాతలు

భువనగిరి రూరల్ : పచ్చలకట్ట సోమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా స్థానిక సింగన్నగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కౌన్సిలర్ ఎనబోయిన లలిత జహంగీర్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక నెంబర్‌3 పాఠశాలలో ఇన్ఫోసిస్ ప్రతినిధి సూదగాని రాజు సౌజన్యంతో సమకూర్చిన నోట్ పుస్తకాలను ఎంఈవో విజయరావు విద్యార్థులకు అందచేశారు. అదేవిధంగా మాజీ జడ్పీటీసీ రేపాక రమేశ్‌రెడ్డి జయంతి వేడుకలో భాగంగా సింగన్నగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ నోట్ పుస్తకాలు, స్టీల్ గ్లాసులు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేపాక సందీప్ రెడ్డి, దిలిప్ రెడ్డి, డిఎన్ చారి తదితరులు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 11-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ ఆగస్టు5 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట40, చిక్కుడు36, క్యాప్సికం42, గోకరకాయ24, మిర్చి (లావు)38, మిర్చి (సన్న)34, క్యారెట్50, క్యాబేజీ14, బీన్నీస్36, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ26, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపొరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

చెత్త రహిత పట్టణ దిశగా అడుగులు



● ఇంటింటా చెత్త సేకరణను ప్రైవేటీకరణకు మున్సిపాలిటీ రంగం సిద్ధం
● రెండు మూడ్రోజుల్లో నోటిఫికేషన్ జారీ
● చెత్త సేకరణకు ప్రతి ఇల్లు డబ్బులు చెల్లించాల్సిందే..

(భువనగిరి టౌన్)
వ్యర్థ పదార్థాల నిర్వహణలో గ్రేటర్ హైదరాబాద్ మునిసపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆదర్శంగా భువనగిరి మునిసిపాలిటీ అడుగులు వేస్తోంది. ఇంటింటా చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించే లక్ష్యంతో ప్రైవేటీకరణ చేసేందుకు మునిసిపల్ యంత్రాంగం రంగం సిద్ధం చేసింది. 30వార్డులకు గాను 20వార్డుల్లో చెత్త సేకరణను ప్రైవేటీకరణ చేస్తూ మిగతా 10వార్డుల్లో ప్రస్తుత కాంట్రాక్ట్ పారిశుధ్య సిబ్బందిచే రోజువారీగా సేవలు అందించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రైవేటీకరణలో భాగంగా చెత్త సేకరణకు ప్రతీ ఇంటి నుంచి నెలకు రూ.40 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రెండు, మూడు రోజుల్లో అధికారులు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

ప్రస్తుతం ఇలా..

మునిసిపాలిటీలో 30వార్డుల్లో సుమారు 12,000 గృహాలు ఉన్నాయి. పట్టణ జనాభా సుమారు 60వేలు ఉన్నది. రోజువారిగా పట్టణంలో 31 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తిఅవుతున్నదని ఒక అంచనా. కాంట్రాక్ట్, రెగ్యూలర్ సిబ్బంది కలిపి సుమారు 200 మంది కార్మికులు 6 ఆటోట్రాలీలు, 6 ట్రాక్టర్లు, తోపుడు బండ్లతో నిర్దేశిత ప్రాంతాల్లో రోజువారీగా లేదా రోజువిడిచి రోజు ఇంటింట చెత్త సేకరిస్తున్నారు. అలాగే రహదారులపై పోగైన చెత్తను కూడా కంపోస్ట్ యార్డుకు తరలిస్తున్నారు. అక్కడ తడి, పొడి చెత్తను వేరుచేస్తూ అవసరాల మేరకు సద్వినియోగం చేస్తున్నారు. అయినప్పటికీ చెత్త సేకరణ పట్టణంలో సమస్యాత్మకంగానే ఉన్నది.

ప్రైవేటీకరణ ఇలా...

ఇంటిలో ఉత్పత్తి అయిన చెత్త వీధుల్లోకి రాకుండా చెత్త సేకరణ సిబ్బందికి చేరాలనేది మునిసిపాలిటీ లక్ష్యం. ఇందుకు గాను 30 వార్డులలో ఎంపిక చేసిన 20 వార్డులలో చెత్త సేకరణను ప్రైవేటీకరణ చేయనున్నారు. ఇందుకోసం ఒక్కోవార్డును ఎంపిక చేసిన ఒక వ్యక్తికే అప్పగిస్తారు. సదరు వ్యక్తికి గరిష్ఠంగా 650 నుంచి 750 ఇళ్లను కేటాయిస్తారు. ఈ మేరకు ప్రతీ ఇంటినుంచి రోజువారీగా చెత్తను సేకరించాలి. సేకరించిన చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేయాలి. పొడి చెత్తను మునిసిపాలిటీ కొనుగోలు చేస్తుంది. తడి చెత్తను వర్మీ ఎరువు తయారీకి వినియోగిస్తారు. చెత్తను సేకరించినందుకు గాను ప్రతీ ఇంటి యజమాని సదరు వ్యక్తికి నెలకు రూ. 40 చార్జీ రూపకంలో చెల్లించాల్సి ఉంటుంది. చెత్త సేకరణను మాత్రం మునిసిపల్ అధికారులే పర్యవేక్షిస్తారు. కాగా అన్ని మునిసిపాలిటీలలో చెత్తసేకరణ ప్రైవేటీకరణ చేయాలని మునిసిపల్ పరిపాలన విభాగం సంచాలకులు (సీడిఎంఏ) ఇటీవలే ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అమలులో మాత్రం ఉమ్మడి జిల్లాలో భువనగిరి మునిసిపాలిటీనే ముందజలో ఉన్నది.

నిర్వహణ ఇలా....

ప్రైవేటీకరణలో భాగంగా చెత్తసేకరణ ఒక్కో ప్రైవేట్ వ్యక్తికి ఒక వార్డు లేదా గరిష్ఠంగా 750 గృహాలను మాత్రమే అప్పగిస్తారు. ఇందుకు గాను డ్రైవర్-కమ్- ఓనర్ పథకంలో భాగంగా ఆటో ట్రాలీ లేదా టీప్పర్ కొనుగోలుకు బ్యాంకులు రుణాలు ఇస్తాయి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 10శాతం, ఇతర వర్గాలు 20శాతం మార్జిన్ మనీగా చెల్లించాల్సి ఉంటుంది. నెల వారి వాయిదాలు మునిసిపాలిటీనే బ్యాంకుకు చెల్లిస్తుంది. 5 సంవత్సరాల వరకు మునిసిపల్ కమిషనర్ పేరిట వాహనాలు రిజిష్టర్ అయి ఉంటాయి. అనంతరం సదరు వ్యక్తికి ఉచితంగా బదలాయింపు జరుగుతంది. ఇందుకుగాను చెత్తసేకరణ వ్యక్తి ఒక్క పైసా కూడా మునిసిపాలిటీకి లేదా బ్యాంకుకు చెల్లించాల్సిన అవసరం ఉండదు. అనగా మొదటగా చెల్లించిన మార్జిన్ మనీతోనే అటోట్రాలీ సదరు వ్యక్తికి సొంతమవుతుంది. అయితే రోజువారి డిజిల్, వాహన మరమ్మత్తులను అతనే బరించాల్సి ఉంటుంది. చెత్తసేకరణకు అవసరమైన వ్యక్తులను కూడా సొంతంగా సమకూర్చుకోని వేతనాలు కూడా ఇచ్చుకోవాల్సి ఉంటుంది.

ఎంపిక ఇలా....

ప్రస్తుతం చెత్త సేకరణ సిబ్బందిని వాహన డ్రైవర్లుగా ఉన్న వ్యక్తులకు చెత్తసేకరణ ఏజెన్సీ అప్పగింతకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. డ్రైవింగ్ లైసెన్స్ విధిగా కలిగి ఉండాలి. వారు అంగీకరించకుంటేనే ఇతరులకు చెత్తసేకరణ పనులను అప్పగిస్తారు. ఈ మేరకు మునిసిపల్ కమీషనర్ జి వేణుగోపాల్‌రెడ్డి ప్రస్తుత డ్రైవర్లతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.

యథావిధిగా ప్రస్తుత కాంట్రాక్ట్ సిబ్బంది

ప్రస్తుత కాంట్రాక్ట్ సిబ్బంది ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు ఉండదని అధికారులు పేర్కొంటున్నారు. ప్రైవేటీకరణ చేయనున్న 20 వార్డులు పోను మిగతా 10వార్డులలో కాంట్రాక్ట్ సిబ్బంది సేవలను పూర్తి స్థాయిలో వినియోగిస్తామని, పట్టణ వ్యాప్తంగా రోజువారీగా మురికి కాల్వలను శుభ్రం చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. చెత్తసేకరణ హక్కులు పొందిన వ్యక్తికి 650 గృహాలు కేటాయిస్తారు. ఒక్కో ఇంటికి రూపాయలు 40 వసూలు చేసుకునే వీలు ఉన్నది. ఈ మేరకు సదరు వ్యక్తికి నెలకు రూపాయలు 26వేల వరకు వసూలు అయ్యే అవకాశం ఉంటుంది. జీహెచ్ఎంసీలో అధిక భాగం ఒక్కో ప్రాంతంలో ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు చెత్తను సేకరిస్తు ఉపాధి పొందుతున్నారు.

నెలకు ప్రజలపై సుమారు రూ. 3.50లక్షల భారం

ప్రైవేటీకరణకు ఎంపిక చేసిన ప్రాంతాల ప్రజలపై నెలకు సుమారు రూ. 3.50లక్షలు ఆర్థిక భారం పడనుంది. చెత్తసేకరణకు ప్రస్తుతం రూపాయలు 40 మాత్రమే చెల్లించాల్సి ఉన్నప్పటికి భవిష్యత్‌లో ఆ మొత్తం పెరిగే అవకాశం కూడా ఉంటుంది. అదే సమయంలో మునిసిపాలిటీపై డిజిల్, వాహనాల మరమ్మత్తు, భీమా చెల్లింపు భారం తగ్గనుంది. అయితే ప్రైవేటీకరణతో పారిశుద్య సేవలు మెరుగవుతాయని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.

ఫలించిన పోరాటం

● అఖిలపక్షం అండదండలతో నెలరోజులుగా ఆటో కార్మికుల ఆందోళన
● దిగివచ్చిన అధికారులు
● రెండు బస్సులకే పరిమితం
● యధావిధిగా ఆటోల కొనసాగింపు
● ఆనందోత్సవాల్లో ఆటో కార్మికులు

పోరాటం ఫలించింది. కొండపైకి బస్సులు రద్దు చేయాలన్న ఆటో కార్మికుల డిమాండ్‌కు యాజమాన్యం దిగివచ్చింది. నడిపే బస్సులు ఐదింటిని మూడింటికి కుదించడంతో సమస్య సద్దుమణిగింది. కార్మికుల్లో ఆనందోత్సావాలు వెల్లివిరిసాయి.

- యాదాద్రి రూరల్

వైటీడీఏ అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం గుట్టపైకి ఆర్టీసీ బస్సులు నడిపించాలని ఆర్టీసీ యాజమాన్యం, దేవస్థానం అధికారులు పట్టుబట్టి నడిపించారు. దీంతో ఆగ్రహించిన ఆటో కార్మికులు తమ జీవనోపాధికి ఆర్టీసి బస్సులు గొడ్డలిపెట్టుగా మారాయని, వాటిని అడ్డుకోకపోతే తమ కుటుంబాలు వీధిన పడతాయని ఆటో కార్మిక సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడ్డాయి. వాటికి తోడుగా అఖిలపక్షాలు, స్థానిక దుకాణదారులు వారి పక్షానే నిలిచారు. దీంతో ఆందోళన రోజురోజుకు మరింత ఉధృతమైంది. అయినా ఆర్టీసీ యాజమాన్యం మొండి వైఖరితో వ్యవహరించినా ఆటో జేఏసి, అఖిలపక్షం నాయకులు జిల్లా యంత్రాంగాన్ని, ఆర్టీసి యాజమాన్యాన్ని గట్టిగా నిలదీశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అఖిలపక్షం, ఆటో కార్మిక జేఏసి, ఆర్డీవో, ఏసీపి పలు దఫాలుగా చర్చలు జరిపారు. మొత్తం బస్సులను రద్దు చేయాలని ఆటో జేఏసి, అఖిలపక్షం ముక్తకంఠంగా ఒకవైపు..మరోవైపు మొత్తం రద్దు చేసే ప్రసక్తి లేదని ఆర్టీసి యాజమాన్యం ఎవరికి వారే భీష్మించారు. దీంతో సమస్య తప్పకుండా పరిష్కరించాలని మరోమారు అధికారులను ఆదేశించారు. చివరకు కొండపైకి



ఆటోలను ప్రారంభిస్తున్న ఏసీపీ మోహన్‌రెడ్డి

ఆర్టీసి సంస్థకు చెందిన ఐదు బస్సులు నడిపిస్తుండగా అందులో మూడు బస్సులను రద్దు చేసి ఆర్టీసీ రెండు బస్సులు, దేవస్థానం బస్సు ఒకటి నడిపేందుకు అధికారులు, ఆటో కార్మిక జేఏసి, అఖిలపక్షం నాయకులు ఒప్పుకున్నారు. దీంతో నెల రోజులుగా రాజీ లేని పోరాటాలు చేసిన ఆటో కార్మికుల సమస్య పరిష్కారమైంది.

కొండపైకి యథావిధిగా ఆటోలు...

ఆర్టీసీ బస్సులు రద్దు చేయాలని ఆటో కార్మికుల జేఏసీ, అఖిలపక్ష నాయకుల కోరిక మేరకు మూడు బస్సులను రద్దు చేయడంతో గురువారం ఆటోలు కొండపైకి యథావిధిగా కార్మికులు నడిపిస్తున్నారు. దీంతో నెల రోజులుగా చేస్తున్న పోరాటానికి ముగింపు పలికారు. అనంతరం గుట్టలో ఆటో కార్మికులు, అఖిలపక్ష నాయకులు సమస్య పరిష్కారం కావడంతో స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక జేఏసీ ఆధ్వర్యంలో తమ ఉద్యమానికి అన్ని విధాలుగా సహకరించిన అఖిలపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులకు, దుకాణదారుల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు బండ్రు శోభారాణి, నాయకులు బబ్బూరి పోశెట్టి, బబ్బూరి శ్రీధర్, రచ్చ శ్రీనివాస్, టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాల ప్రధానకార్యదర్శి యాదగిరిగౌడ్, టీడీపీ జిల్లా కార్యదర్శి పల్లెపాటి బాలయ్య, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, కైరకొండ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నియమాలు పాటించాలి : ఏసీపీ


ఆటో కార్మికులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను సక్రమగా నడుపుకోవాలని, గతంలో కార్మికులకు ఉన్న మంచి పేరు నిలబెట్టుకోవాలని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోరాదని, నియమాలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏసీపి సాదు మోహన్‌రెడ్డి వెల్లడించారు. ఆయనతో పాటు స్థానిక సీఐ ఆంజనేయులు ఉన్నారు.

మినీ లోకం



మంచి మాట

భగవంతుడు విగ్రహాల్లో ఉండడు. మీ భావాలే భగవత్ స్వరూపం. మీ మనసే దేవాలయం



● చాణిక్యుడు

ఆలేరు యువకుడికి పీహెచ్‌డీ



ఆలేరు : పట్టణానికి చెందిన శ్రీరామోజీ కిశోర్‌కుమార్ పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. పట్టణంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలో 10వ తరగతి చదివిన ఆయన ఐఐటీ కరక్‌పూర్‌లో కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశారు. అనంతరం అక్కడే పీహెచ్‌డీలో చేరారు. కంట్రోలింగ్ డి అసెంబ్లీ ఆఫ్ నానో ప్రాక్టికల్ ఎం పానిమార్ నానో కంపోజిష్ అంశంలో పీహెచ్‌డీ చేశారు. ఈనెల 6న కరక్‌పూర్‌లో జరిగిన స్నాతకోత్సవంలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

ఉరితాళ్లతో నిరసన

భువనగిరి టౌన్ : కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలకు యాజమాన్యాలే కారణమంటూ ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం పట్టణంలో ఉరితాళ్ళతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు వనం రాజు మాట్లాడుతూ ఫీజులు, చదువుల పేరిట విద్యార్థులను వేధించడం కార్పొరేట్ యాజమాన్యాలకు పరిపాటిగా మారిందన్నారు. చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుడండంతో విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయన్నారు. కార్యక్రమంలో బట్టుపల్లి నవీన్, విజయ్, చింతల శివ, శ్రీకాంత్, నరేశ్, మల్లేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

కానరాని.. ఈ-పాలన



ఆంధ్రజ్యోతి పరిశీలన

ఈ-పంచాయతీ సేవలు సామాన్యులకు అందని ద్రాక్షలా మారాయి. గ్రామపంచాయతీల్లో వివిధ ధ్రువపత్రాల జారీ, అభివృద్ధి ప్రణాళికలు, ఆదాయ వ్యయాల వివరాలతోపాటు ప్రతీపాలనా వ్యవహారాలు ఈ-పంచాయతీ ద్వారా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించాయి. కానీ ఈ సేవలు అమలుకు నోచడం లేదు.

- పంచాయతీల్లో మూలకు పడిన కంప్యూటర్లు
- ఆపరేటర్లను నియమించని ప్రభుత్వం
- గ్రామాల్లో ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించని తీరు
- అమలుకు నోచని మంత్రి కేటీఆర్ ఆదేశాలు
- ఈనెల 15నాటికి ఈ-పంచాయితీలుగా మార్చాలని ఆదేశాలు

ఈ-పంచాయతీలపై నీలినీడలు

(నల్లగొండ)

తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీల్లో పారదర్శక, జవాబుదారీ పాలనకోసం అన్ని గ్రామ పంచాయతీలను ఈ-పంచాయతీలుగా మారుస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచడం లేదు. ఈ ఆగస్టు 15 నాటికి అన్ని గ్రామాల్లో ఆన్‌లైన్ వ్యవస్థీకరణ జరగనుందని పేర్కొనప్పటికీ అందుకనుగుణంగా చర్యలు తీసుకోలేదు. ఈ-పంచాయతీ వ్యవస్థ అందుబాటులోకి వస్తే జనన, మరణ ధ్రువీకరణపత్రాలతోపాటు గ్రామపంచాయతీల రికార్డులను ఆన్‌లైన్‌లో పొందుపర్చడం, ఇంటి పన్ను, గ్రామ పంచాయతీ వివరాలవివరాలను పొందుపర్చడం, గ్రామ జ్యోతి కమిటీ వివరాలు సేకరించడం, అభివృద్ధి పనులను అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. అదేవిధంగా గ్రామానికి మంజూరవుతున్న 14వ ఆర్థికసంఘం నిధుల గురించి, చేపడుతున్న అభివృద్ధి పనులను సవివరంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లయితే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అయితే ఈ విధానం అమలు చేయడంకోసం అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. జిల్లాలో 502 గ్రామ పంచాయతీలు, 268 క్లస్టర్లు ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్లను పంపిణీ చేయడంలో భాగంగా 301 కంప్యూటర్లను అందజేసింది. అంటే 301 గ్రామాల్లో కంప్యూటర్లు ఉన్నప్పటికీని జిల్లా వ్యాప్తంగా 45 మంది ఆపరేటర్లు మాత్రమే ఉన్నారు. గ్రామాల యూనిట్‌గా ఈ-పంచాయతీలను కొనసాగించాల్సి ఉనప్పటికీ కొన్నిచోట్ల మాత్రమే మండలాలు యూనిట్‌గా చేసి ఆ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

(కలెక్టరేట్, సూర్యాపేట)

ప్రస్తుత సమాజంలో రోజురోజుకూ వస్తున్న మార్పులతో పాలనను కూడా అదే స్థాయిలో ప్రజలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి గ్రామంలో గ్రామానికి చెందిన సమాచారం కావాలంటే వెంటనే తెలుసుకునేందుకు శ్రీకారం చుట్టింది. గతంలో మాదిరిగా కేవలం దస్త్రాలపైనే ఆధారపడకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా గ్రామాలను ఈ-పంచాయతీలుగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ఇది వరకే ప్రకటించింది. అందుకోసం పూర్వ నల్లగొండ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు రెండేళ్ల క్రితం కంప్యూటర్లను అందించింది. అయితే గ్రామాల్లో అందించిన కంప్యూటర్లు మూలకు పడ్డాయి. గ్రామాల్లోని పూర్తి సమాచారాన్ని దస్త్రాలతోపాటు కంప్యూటర్‌లో పొందుపరిచేందుకు గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం కంప్యూటర్లను అందించింది. కానీ వాటిని ఆపరేట్ చేసేందుకు అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్లను మాత్రం నియమించలేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలను ఈ-పంచాయతీలుగా మార్చి ప్రజలకు ఆన్‌లైన్ ద్వారా పౌర సేవలందించాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేటీఆర్ మే నెలలో సమీక్ష నిర్వహించారు. ఈనెల 15వ తేదీనాటికి రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలను ఈ-పంచాయతీలుగా మార్చాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలు జిల్లాలో అమలుకు నోచుకోలేదు.

పూర్వ నల్లగొండ జిల్లాలో 666 గ్రామాలకు కంప్యూటర్లు

పూర్వ నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్న 1,176 గ్రామపంచాయతీలకు గానూ ప్రభుత్వం మూడు దశల్లో కంప్యూటర్లను అందించింది. మొత్తం మూడు దశల్లో కలిపి 666 గ్రామపంచాయతీలకు కంప్యూటర్లను అందజేసింది. మొదటి దశలో 171గ్రామ పంచాయతీలకు అందించగా అప్పుడు 101మందిని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా ఆపరేటర్లుగా నియమించారు. అనంతరం రెండోదశలో 402, మూడో దశలో 93గ్రామాలకు కంప్యూటర్లను పంపిణీచేశారు. వారికి నెలకు రూ.6700అప్పుడు వేతనం చెల్లించారు. కొన్నాళ్లపాటు ఆపరేటర్లు పనిచేశారు. మిగిలిన గ్రామ పంచాయతీలకు ఆపరేటర్లను నియమించలేదు. అనంతరం ఏజెన్సీ కాలపరిమితి ముగియడంతో ఆపరేటర్లను తొలగించారు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లాలో 323 గ్రామాలకు 229 గ్రామాల్లో కంప్యూటర్లున్నాయి. ఎక్కడా కూడా ఆపరేటర్లు లేకపోవడంతో కంప్యూటర్లు మూలకు పడి ఉన్నాయి. అయితే నూతనంగా ఆపరేటర్లను నియమించి వారికి నెలకు రూ.8వేల వేతనం అందించాలని పంచాయతీరాజ్ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నేటికీ అమలుకు నోచుకోలేదు.

త్వరలో ఈ-పంచాయతీలుగా..



జిల్లాలో ఉన్న అన్ని గ్రామపంచాయతీలను ఈ-పంచాయతీలుగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే పలు గ్రామాలకు కంప్యూటర్లు అందించాం. కంప్యూటర్లు అందించిన గ్రామ పంచాయతీలకు వాటి నిర్వహణ కోసం ఆపరేటర్లను త్వరలోనే నియామకం చేస్తాం. నెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. త్వరలోనే గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ద్వారా పలు రకాల ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయి.

● రాంమోహన్‌రాజు, డీపీవో సూర్యాపేట

ఆర్థికంగా భారం



గ్రామపంచాయతీల్లో ఆన్‌లైన్ సౌకర్యం లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ సేవలు పొందాలంటే మండల, జిల్లాకేంద్రాలకు వెళ్లాల్సి వస్తుంది. దీంతో డబ్బులు ఖర్చవుతున్నాయి. గ్రామ పంచాయతీల్లో పౌర సేవలు అందిస్తే గ్రామంనుంచే ప్రభుత్వ సేవలు పొందే అవకాశముంది.

● కీసర సతీష్, నామవరం, మోతె మండలం

కంప్యూటర్లు ఉన్నాయి...ఆపరేటర్లే లేరు..!



బీ.వెల్లెంలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్

నార్కట్‌పల్లి: మండలంలో మొత్తం 19 గ్రామపంచాయతీలకు ఈ-పంచాయతీ కింద 10 గ్రామ పంచాయతీలను ఎంపికచేశారు. కానీ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించకపోవడం, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకుని గ్రామ పంచాయతీ ఆదాయం నుంచే వేతనం చెల్లించుకోవాలని చెప్పడంతో ఆపరేటర్లను నియమించుకునే పరిస్థితులులేక దాదాపు సగానికిపైగా ఈ-పంచాయతీల్లో కంప్యూటర్లు మూలనపడ్డాయి. కేవలం నార్కట్‌పల్లి, చెర్వుగట్టు, ఎల్లారెడ్డిగూడెం, ఎం.ఎడవల్లి గ్రామాల్లో మాత్రమే కంప్యూటర్‌ల ద్వారా ఈ-పంచాయతీ సేవలు అందుతున్నాయి. ఆపరేటర్లను ఇంటర్‌నెట్ సౌకర్యంలేని కొన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు ప్రత్యేకించి ఇద్దరు ఆపరేటర్లను నియమించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తమ పనులను ఈ-పంచాయతీ ద్వారా చక్కబెట్టుకుంటున్నారు.

అమలుకు నోచని ఈ-పంచాయతీ



దుప్పలపల్లిలో..

తిప్పర్తి: గ్రామాల్లో అభివృద్ధి నిధులు, ఖర్చులు, ఇంటి పన్నులు, జనన, మరణ వివరాల నమోదు తదితర వివరాలను కంప్యూటరీకరణ చేసేందుకు 2015 జనవరి 1నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఈ-పంచాయతీలను ప్రారంభించింది. మండల పరిషత్ పరిధిలో 21 గ్రామపంచాయతీలకు కంప్యూటర్లను కూడా అందజేసింది. అయితే కంప్యూటర్ ఆపరేటర్లను మాత్రం ముగ్గురినే నియమించారు. దీంతో గ్రామస్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరటం లేదు. ఇచ్చిన కంప్యూటర్లు కూడా నిరుపయోగంగా ఉంటున్నాయి. ప్రస్తుతం ఉన్న ఆపరేటర్లకు కూడా గ్రామ పంచాయతీ నిధుల నుంచి జీతాలివ్వాలని ఉండటంతో గ్రామసర్పంచ్‌లు నెల నెలా జీతాలివ్వక పోవటంతో ఇబ్బందులెదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అవసరమైన ఆపరేటర్లను నియమించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపయోగంగా..




నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం

చౌటుప్పల్ రూరల్: ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈపంచాయతీలు నిరుపయోగంగా మారాయి. ఈ పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించకపోవడంతో అలంకారప్రాయంగా మారుతున్నాయి. పౌర సేవలన్నీ ఆగస్టు 15లోపు ఆన్‌లైన్‌లోనే అందించాలని మంత్రి కేటీఆర్ గత ఏడాది ఆదేశించారు. దీంతో అనేక గ్రామాల్లో ఈ పంచాయతీలను ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ మండలంలో 25గ్రామ పంచాయతీలుండగా 12 గ్రామాల్లో ఈ పంచాయతీలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం నాలుగు గ్రామ పంచాయతీల్లో మాత్రమే పౌర సేవలు అందుతున్నాయి. మిగతా గ్రామపంచాయతీల్లో ఆపరేటర్లు లేకపోవడంతో పౌరసేవలు నిలిచిపోయాయి. ఆపరేటర్ల వేతనాలు చెల్లించలేక గ్రామ పంచాయతీలు చేతులెత్తేశాయి.

అమలు జాడేదీ..?

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

యాదాద్రి భువనగిరి జిల్లాలోని 16మండలాల్లో 334 గ్రామపంచాయతీలను పాలనా సౌలభ్యంకోసం 128 క్లస్టర్లుగా ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌ను ఈ-పంచాయతీగా ఏర్పాటు చేసి ఆ పంచాయతీ పరిధిలోని పాలనా వ్యవహారాలు పూర్తిగా పౌరులకు ఆన్‌లైన్‌లో అందించాలనేది లక్ష్యం. ఇందుకోసం ప్రతి క్లస్టర్‌కు కంప్యూటర్లు, ఆపరేటర్లను నియమించాల్సి ఉంది. అయితే కేంద్ర ప్రభుత్వ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా అమలు కంప్యూటర్లను సమకూర్చిన ప్రభుత్వం విధులు నిర్వహించడానికి మాత్రం కంప్యూటర్లను ఏర్పాటు చేయలేదు. జిల్లాలోని 128 క్లస్టర్ పంచాయతీలో ఈపంచాయతీ సేవలకుగాను రెండు క్లస్టర్లకు ఒక ఆపరేటర్ చొప్పున 64 మంది ఆపరేటర్లను నియమించాల్సి ఉంది. కానీ ప్రస్తుతం జిల్లాలో 23మంది ఆపరేటర్లు మాత్రమే పనిచేస్తున్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా నియమితులైన ఈ ఆపరేటర్లకు ఆరేడుమాసాలుగా వేతనాలు కూడా అందడంలేదు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కంప్యూటర్లలో తమ పంచాయతీ పరిధిలో ఆదాయ, వ్యయాల వివరాలు నమోదు చేయడం తప్ప ఆన్‌లైన్ సదుపాయాలు అందుబాటులో లేవు.



తిమ్మాపురం గ్రామపంచాయతీ

పౌర సేవల అమలు జాడేదీ..?

పంచాయతీల్లో పౌరులకు అవసరమైన సేవలు ఆన్‌లైన్‌ద్వారా పారదర్శకంగా.. సులభతరం చేయడానికి ఏర్పాటు చేయాలని ఈ-పంచాయతీ వ్యవస్థ తమతమ నివేదికలు కంప్యూటరీకరణ చేయడానికి మాత్రమే పరిమితమయ్యాయి. జిల్లాలోని ప్రతి మండలకేంద్రంలో ఇద్దరు ఆపరేటర్లను నియమించి.. వారి ద్వారానే అధికారికంగా ప్రభుత్వనికి అందజేసే నివేదికలు కంప్యూటరీకరణ చేస్తున్నారు తప్ప పౌర సేవలు మాత్రం ఎక్కడా అమలు కావడం లేదు. జిల్లాలో ప్రస్తుతం ఈ పంచాయతీ విధానంలో ప్రియ సాఫ్ట్ ప్రభుత్వంనుంచి వచ్చిన నిధులు, వాటి వినియోగం, ఇంటిపన్నుల వసూళ్లు, అసెట్ డైరెక్టరీ, గ్రామ అభివృద్ధికి గ్రామజ్యోతి కమిటీల ప్రతిపాదనలు, అమలు తీరుతెన్నులను నమోదు చేయడానికి పంచాయతీరాజ్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. అయితే కంప్యూటర్ ఆపరేటర్ల కొరత, పంచాయతీ కార్యదర్శులకు వీటిపై అవగాహన లేకపోవడంతో ఈ నాలుగువివరాలు నమోదు చేయడంలో కూడా జిల్లాలో పూర్తిగా వెనుకబడిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నేరుగా అందిస్తున్న నిధులు, వాటి వినియోగంపై ఈ పంచాయతీ ప్రియసాఫ్ట్ నివేదికను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే 2016-17 సంవత్సరానికి జిల్లాలోని 334 పంచాయతీలకుగాను 246 పంచాయతీల్లో అప్‌లోడ్‌చేశారు. మరో 88 పంచాయతీల్లో పెండింగ్‌లోనే ఉన్నాయి. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు, తదితర ఆదాయ వ్యయాలను ఈ పంచాయతీ మాడ్యులర్‌లో ఆన్‌లైన్ చేయాల్సి ఉంటుంది. కాని జిల్లాలో 2016-17 సంవత్సరానికి చెందిన ఇంటిపన్నుల వసూళ్ల ప్రక్రియ కేవలం 40 పంచాయతీల్లో మాత్రమే పూర్తిచేశారు. మరో 294 పంచాయతీల నమోదు పెండింగ్‌లోనే పడింది.

గ్రామీణ అభివృద్ధి ప్రణాళిక గ్రామంలోనే తయారు చేయడానికి ఏర్పాటైన గ్రామ జ్యోతి కార్యక్రమాలు ఆన్‌లైన్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ప్రణాళికలు, వాటి అంచనాలు తదితర అంశాలను గ్రామజ్యోతి సభలో చర్చించి తయారు చేసిన నివేదికల తయారీకి ఈ పంచాయతీ వ్యవస్థలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సిద్ధంచేశారు. అయితే ఇప్పటివరకు జిల్లాలో గ్రామజ్యోతి సాఫ్ట్‌వేర్‌లో ఏ ఒక్క గ్రామానికి చెందిన ప్రగతిని నమోదు చేయలేదు. దీనికి అసలు కారణం ఈ గ్రామజ్యోతి సాఫ్ట్‌వేర్ పనిచేయడం లేదని పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు.

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో...

ప్రత్యేక వైద్యం



ఆలేరులోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్

- స్పెషలిస్టు డాక్టర్లతో వైద్య సేవలు
- పీజీ వైద్య విద్యార్థుల తప్పనిసరి సేవల వినియోగం
- మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో సేవలకు రెట్టింపు వేతనం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆలేరు, దేవరకొండ ఎంపిక

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు విశ్వాసం కలిగించే దిశలో ప్రత్యేక కార్యక్రమాలు ముమ్మరమయ్యాయి. వైద్య విధానపరిషత్తు నిర్వహణలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో ప్రత్యేక వైద్య నిపుణులను నియమించి మెరుగైన వైద్యసేవలు అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు పూర్తిచేసింది. ఆసుపత్రుల్లో గైనకాలజీ, పిల్లల వైద్య నిపుణులతో పాటు అవసరమైన శస్త్ర చికిత్సలు చేయడానికి అనస్తీషియా వైద్యులను నియమించడం ద్వారా సీహెచ్‌సీలలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని నిర్ణయించింది. దీని కోసం ప్రభుత్వం పీజీ వైద్య విద్యను పూర్తిచేసిన స్పెషలిస్టు వైద్యులను తప్పనిసరి నిబంధనల ప్రకారం నియామకం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 870 మంది స్పెషలిస్టులను తప్పనిసరి వైద్య సేవల నిబంధనల ప్రకారం సీహెచ్‌సీలకు కేటాయిస్తున్నారు. అయితే కొంతమంది మారుమూల గ్రామీణ పట్టణాలు, గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో విధులు నిర్వహించడానికి నిరాసక్తి చూపుతున్నారు. అయితే ఇటువంటి ప్రాంతాల్లో విధులు నిర్వహించే స్పెషలిస్టులకు సాధారణ వేతనం రూ.40వేలకు రెట్టింపుగా.. రూ.80 వేలు చెల్లించడానికి నిర్ణయించారు. దీంతో అరకొర వైద్యం అందుతున్న కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో సుఖ ప్రసవాలు, చిన్నపిల్లల సంరక్షణ, అవసరమైన శస్త్ర చికిత్సలకు సమీపంలోని పట్టణాలు, నగరాలకు తరలించే అవకాశం లేకుండా పోతుందని భావిస్తున్నారు.

అమ్మఒడి కేసీఆర్ కిట్ అమలులో భాగంగానే..

మాతా, శిశు సంరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ప్రవేశపెట్టిన అమ్మఒడి కేసీఆర్ కిట్ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసే కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య నిపుణులను(స్పెషలిస్టులు) నియమిస్తున్నారు. కేసీఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి గర్భిణులు వరుస కట్టారు. ఈ పథకం కింద నమోదవుతున్న వారి సంఖ్య పెరుగుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్లలో వైద్యుల కొరత అధికమైంది. దీంతో సరైన మానవ వనరులు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అయితే ఆసుపత్రుల్లో నేరుగా వైద్యుల నియామక ప్రక్రియ జాప్యంతో కూడినది కావడంతో పీజీ వైద్య కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు తప్పనిసరి ప్రభుత్వ వైద్యం చేయాలన్న నిబంధనలపై దృష్టిసారించారు. దీనిలో భాగంగా పీజీ పూర్తిచేసిన ప్రత్యేక వైద్యులను సీహెచ్‌సీల్లో నియమించడం ద్వారా అక్కడి స్కానింగ్, ఆధునాతన లేబర్‌రూమ్‌లు, ఆపరేషన్ థియేటర్లను వినియోగించుకుని మెరుగైన వైద్యం అందించే అవకాశాలు ఏర్పడుతున్నాయి. అయితే తప్పనిసరి నిబంధన కింద నియమితులైన స్పెషలిస్టులకు నెలకు రూ.40వేల వేతనంపై గ్రామీణ పట్టణాలు, గిరిజన ప్రాంతాల్లో గల సీహెచ్‌సీలల్లో పనిచేయడానికి అనాసక్తి చూపుతున్నారు. దీంతో గ్రామీణ, మారుమూల పట్టణ, గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో స్పెషలిస్టులు విధులు నిర్వహించేందుకు వారి వేతనాన్ని రూ.40 వేల నుంచి రూ.80 వేలకు పెంచారు. ఆ విధంగా రెట్టింపు వేతనం చెల్లించే సీహెచ్‌సీలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. వీటిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఆలేరు, నల్లగొండ జిల్లా పరిధిలోని గిరిజన ప్రాంతం దేవరకొండను ఎంపిక చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రభుత్వం రెట్టింపు వేతనానికి ఎంపిక చేసిన సీహెచ్‌సీ కేంద్రాల్లో ఏడాది కాలం పనిచేయడానికి స్పెషలిస్టులు ముందుకు వచ్చినట్టుగా వైద్య ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఆలేరులో తీరునున్న వైద్యుల కొరత

ఆలేరులోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం 8 వైద్యుల పోస్టులను మంజూరు చేసింది. అయితే ఎనిమిది మంది వైద్యులకుగాను రెగ్యులర్‌గా ఇద్దరు వైద్యులు మాత్రమే పనిచేస్తున్నారు. మరో ఇద్దరు వైద్యులను భువనగిరి ఏరియా ఆసుపత్రి నుంచి డిప్యూటేషన్‌పై బదిలీ చేసి విధులు బదలాయించారు. మరో నాలుగు పోస్టులను కాంట్రాక్టు విధానంలో నియమించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే ప్రభుత్వం ఇటీవల తప్పనిసరి సేవ నిబంధనల కింద జరిపిన నియామకాల్లో రెట్టింపు వేతనాలపై ఆలేరు సీహెచ్‌సీని ఎంపిక చేయడంతో ఈ ఆసుపత్రికి గైనకాలజీ, చిన్నపిల్లల, అనస్తీషియా వైద్య నిపుణుల కేటాయింపు జరగనున్నట్టుగా తెలుస్తోంది.

యాదాద్రి కొండపై నుంచి జారిన బండరాళ్లు



కందకంలో పడ్డ బండరాయి

యాదాద్రి టౌన్ : యాదాద్రిలో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి పూర్తిగా కరిగి గురువారం కొండ పైనుంచి బండరాళ్లు జారిపడ్డాయి. అయితే ఆ రాళ్లు కందకంలో పడడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో అధికారులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆలయ విస్తరణ పనుల కారణంగా కొండ చుట్టూ వైటీడీఏ రక్షణగోడ నిర్మాణాన్ని చేపడుతున్న సంగతి తెలిసిందే... ఈ మేరకు కొండ పైభాగంలో ఆర్‌అండ్‌బీ అడ్డుగా ఉన్న బండరాళ్లను తొలగిస్తోంది. తొలగించిన బండరాళ్లను కొండ భాగంలోనే వదిలివేసి మట్టిని నింపారు. దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి కరిగిపోయి కొండపై నుంచి పట్టణంలోని రోడ్డు మీదకు వచ్చి చేరుతోంది. బుధవారం కురిసిన భారీ వర్షానికి కొండపై మట్టి కిందకు రాగా.. గురువారం బండరాళ్లు కిందకు దూసుకు వచ్చాయి. అయితే ఆ రాళ్లు కొండ కింద ప్రాంతంలో తీసిన కందకంలో పడడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే కందకంలో ఉన్న వర్షం నీరు, చిన్నచిన్న రాళ్లు ఎగిరి పడ్డాయి. ఆ సమయంలో వాహనాల రద్దీ ఎక్కువగా లేక పోవడంతో ప్రమాదం తప్పింది. రక్షణగోడ వచ్చే పాంత్రంలో కొండకింది భాగంలో వర్షం నీటితో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు రెండు మీటర్ల గోడను నిర్మించేందుకు తవ్విన కందకంలో బండరాయి పడడంతో ప్రమాదం తప్పింది కానీ భవిష్యత్తులో మరిన్ని బండరాళ్లు కిందకు దొర్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కొండచుట్టూ సరైన రక్షణ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బండరాళ్లు జారిపడ్డ ప్రాంతం ఇదే...

శాస్త్రోక్తంగా నిత్యారాధనలు



బాలాలయంలో హోమ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గురువారం నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి బాలాలయ కవచమూర్తులకు హారతి నివేదించారు. మండపంలో ఉత్సవమూర్తులను అభిషేకించి అర్చించారు. విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన హోమం చేసి నిత్యకల్యాణ పర్వాల తంతు చేపట్టారు. ఆగమ శాస్త్ర పద్ధతిలో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు అర్చకులు స్వామివారి ఆశీస్సులు అందజేశారు. శివాలయంలో రామలింగేశ్వరుడికి ఆరాధనలు, సత్యనారాయణస్వామి వ్రత పూజలు శైవ సంప్రదాయరీతిలో నిర్వహించారు. బాలాలయంలో సాయంత్రం వెండి జోడు సేవలు, స్వామి, అమ్మవార్లకు సహస్రనామార్చనలు కొనసాగాయి.

నిత్య ఆదాయం రూ.6.87 లక్షలు

స్వామికి గురువారం భక్తుల నుంచి రూ.6,87,404 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.63,242, ప్రత్యేకదర్శనాల ద్వారా రూ.41,000, వ్రతపూజల ద్వారా రూ.72,500, కల్యాణకట్ట ద్వారా రూ.24,000 గదుల విచారణశాఖ ద్వారా రూ.64,750, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.2,82,720, శాశ్వత పూజల ద్వారా రూ.18,000 వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్టు23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చట్ట సభలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

వలిగొండ: బీసీలకు చట్టసభలో 50శాతం రిజర్వేషన్‌లు కల్పించి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి గుజ్జ రమేష్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 4నుంచి 8 వరకు బీసీ జాతీయసంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం అయ్యిందని తెలిపారు. మండల బీసీ సంఘం నాయకులు గుజ్జ రమేష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రావుల రాజు, అంజయ్య, నరేష్, కృపాసాగర్ పాల్గొన్నారు.

హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

● డీఆర్‌డీవో వెంకట్రావు

భూదాన్‌పోచంపల్లి: హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని డీఆర్‌డీవో వెంకట్రావు అన్నారు. హరితహారంలో భాగంగా గురువారం మండలంలోని పిలాయిపల్లి మూసి వాగు పరివాహక ప్రాంతంలో ఈత, కొబ్బరి మొక్కలు నాటేందుకు స్థల పరిశీలన కోసం జిల్లా అటవీ శాఖ అధికారి డి.వెంకటేశ్వరరెడ్డితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ గట్లు, మూసీ పరివాహక ప్రాంతాల్లో అనువైన మొక్కలు నాటి జిల్లాలోనే మండలాన్ని ప్రధమ స్ధానంలో నిలపాలని అధికారులకు సూచించారు. హరితహారంలో నాటిన మొక్కల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియ, ఎంపీడీవో గుత్తా నరేందర్‌రెడ్డి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ యశోద, సర్పంచ్ ఆర్ల స్వాతి హరీష్, ఎంపీటీసీ జ్యోతి విశ్వనాధం, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో వెంకట్రావు

నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కలిగిఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న స్వామి

సంస్థాన్‌నారాయణపురం: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ మోహనయ్య, పాపారావులు మాట్లాడుతూ నులి పురుగుల నిర్మూలనకు తీసుకోవాల్సిన ట్యాబ్లెట్‌లు, పాటించాల్సిన నియమాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆగస్టు 17 నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర చారి, ఉపాధ్యాయులు శంకర్, జోసెఫ్, సుగుణ దేవి, పుష్పలత, పల్లవి, సబియా తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. నట్టల వ్యాధులు, వాటి నివారణ చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై వైద్యసిబ్బంది సూచనలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, సూపర్‌వైజర్ సత్యనారాయణ, శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, హెల్త్ అసిస్టెంట్‌లు వేణు గోపాల్, వెంకటేష్, కృష్ణవేణి, ఫర్హాత్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండలంలో మెజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేసేందుకు 17,534 మంది చిన్నారులను గుర్తించినట్టు వర్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్వామి తెలిపారు. మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వారికి ఈ వ్యాక్సిన్ వేయనున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వ్యాక్సిన్ వేస్తామని ఆయన తెలిపారు. జ్వరం, పిట్స్, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఈ వ్యాక్సిన్ వేయ కూడదని ఆయన తెలిపారు. ఈనెల17 నుంచి వచ్చే నెల 23 వరకు వ్యాక్సిన్ వేస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ఆరోగ్య అధికారి చంద్రశేఖర్, విస్తరణ అధికారులు సత్యనారాయణ, శ్రీనివాస్, వేణుగోపాలు ఉన్నారు.


మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సరస్వతి

భూదాన్‌పోచంపల్లి: మండల వ్యాప్తంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఎంపీపీ సార సరస్వతి విద్యార్థినులకు నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఉపాధ్యాయ సెల్
జిల్లా కన్వీనర్‌గా శ్రీనివాస్

వలిగొండ: బీజేపీ ఉపాధ్యాయ సెల్ జిల్లా కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్, దంతూరి సత్తయ్యగౌడ్, రాచకొండ కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈనెల 9 నుంచి 10వరకు బుకింగ్ చేసుకున్న వారికి శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - గౌతమ్‌నంద
శ్రీనివాస - ఫిదా
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : నక్షత్రం

హామీల అమలులో విఫలమైన టీఆర్‌ఎస్ ప్రభుత్వం

సంస్థాన్‌నారాయణపురం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, నేషనల్ హ్యాండ్లూం బోర్డు డైరెక్టర్ కర్నాటి ధనుంజయలు అన్నారు. మండలకేంద్రంలో గురువారం బీజేపీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రకటించి ప్రభుత్వమే ఉత్సవాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, ఊసోజు వెంకట చారి, సాగర్ల లింగయ్య, వంగరి రఘు, భాస్కర నర్సింహా, ఆత్కూరి రాములు, సూరేపల్లి శివాజీ,సుర్వి రాజు, గుండు రాజు, సుర్వి సురేష్, జక్కర్తి భిక్షపతి, గొల్లూరి యాదగిరి,సంగిశెట్టి లక్ష్మినారాయణ, మొగుదాల వెంకటేష్, శికిలంమెట్ల వెంకటేష్,చెర్కు జంగయ్య, మహేందర్, రాజు, భిక్షపతి, చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

ఘనంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ

భూదాన్‌పోచంపల్లి: టీఆర్‌ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సార సరస్వతి, పాటి సుధాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కందాటి సుధాకర్‌రెడ్డి, దొడ్డమోని చంద్రం యాదవ్, గుండు మధు, వెంకటేష్, శంకరయ్య, ఆనంద్,జెన్నయ్య, రంగ మధు, జింకల యాదగిరి, పెద్దల శేఖర్, కర్నాటి అంజమ్మ పాల్గొన్నారు.

సేవా భావాలను పెంపొందించుకోవాలి

రామన్నపేట: సేవా భావాలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని రాష్ట్ర గ్రంధాలయసంస్థ మాజీ చైర్మన్ జెల్ల మార్కండేయ కోరారు. మార్కండేయ కూతురు దివంగత జెల్ల ప్రేమలత స్మారకార్థం స్వగ్రామమైన బోగారం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం కలిసి బ్యాగ్‌లు, బెల్టులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాపోలు శివ రంజని, మత్స్యశాఖ రాష్ట్ర డైరెక్టర్ జినుకల ప్రభాకర్, ఉప సర్పంచ్ కూనురు మల్లేశం, పాఠశాల హెచ్‌ఎం విఘ్నేశ్వరి, జెల్ల చంద్రమౌళి, బొడ్డుపల్లి లింగయ్య, వనం కిష్టయ్య, కూనూరు శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

కళాశాలల బంద్ విజయవంతం

వలిగొండ: ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకుమండల కేంద్రంలో కళాశాలల బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ బాగ్ కన్వీనర్ సాయి కుమార్, పట్టణ కన్వీనర్ బుంగమట్ల మహేష్, సాయి, మహేష్, నవీన్, పవన్, మత్స్యగిరి, మణి, అరవింద్, పాల్గొన్నారు.

చౌటుప్పల్: ఏబీవీపీ ఆధ్వర్యంలో మండలంలో గురువారం కళాశాలల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ బాగ్ కన్వీనర్ నవీన్, బోయిని వంశీ, పోలోజు రాజ్‌కమల్, మల్లికార్జున్, సాయిబాబా, నరేష్, సందీప్, శశి, పాల్గొన్నారు.

ఖాదీ వస్త్రంతో జెండాను ఎగురవేయాలి

చౌటుప్పల్ రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఖాదీ వస్త్రంతో నేసిన జాతీయ జెండాను ఎగురవేయించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు తాళ్ల యాదగిరి కోరారు. ఈ మేరకు గురువారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ అహ్మద్‌చే ఖాదీ జెండాలను ఆవిష్కరింపచేశారు. కార్యక్రమంలో వీఆర్వో గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ పంచాయతీ కార్యదర్శి బదిలీ

చౌటుప్పల్: చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎంఏ సలీం బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ ఇన్‌చార్జి వెంకట్రావు ఆదేశాలు జారీచేశారు. బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు. చౌటుప్పల్ ఇన్‌చార్జీ కార్యదర్శిగా ఈవో పీఆర్‌డీకి బాధ్యతలు అప్పగించారు. కాగా చౌటుప్పల్ గ్రామపంచాయతీ అక్రమాలపై జరిగిన విచారణ నేపధ్యంలో ఈవోపై బదిలీ వేటు పడినట్లు తెలుస్తుంది.

శాంతి సామరస్యాన్ని కాపాడాలి

సంస్థాన్‌నారాయణపురం: దేశంలో శాంతిసామరస్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు ముస్లిం నాయకులు కోరారు. మండల కేంద్రంలోని మహబూబియా మసీద్‌లో శాంతి యాత్ర నిర్వహణకు సంబంధించి గురువారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో గౌసుద్దీన్‌ఖురీషీ, డాక్టర్ హమీద్, ఫయాజ్, రహీం షరీఫ్, మహమూద్,నిజాముద్దీన్, బషీర్, జుబేర్ ఖాజా, బురాన్ సాబ్, ఆశం ఫారుకి, జుబేర్, అమాన్, హజహర్, అల్తాఫ్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం: కాంట్రీబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు తహసీల్దార్ శ్రీనివాస్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్.సతీష్, బి.ముత్యాలు, శేఖర్, శోభ, మహేశ్వరి, అశోక్‌రెడ్డి, శ్రీకాంత్, విజయరాణి, సురేష్, తదితరులున్నారు. సతీష్‌అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

బస్సును పునరుద్ధరించాలి

చౌటుప్పల్ రూరల్: తూర్పుగూడెం, కుంట్లగూడెం మీదుగా రద్దు చేసిన బస్సును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం వలిగొండ-చౌటుప్పల్ ప్రధాన రహదారిపై ఎంజీఎం స్టేజీ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బూర్గు కృష్ణారెడ్డి, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఉపసర్పంచ్ చెన్నబోయిన వెంకటేశం, పల్లె శివకుమార్, కొండే శ్రీశైలం, గంగదేవి సైదులు, జంగిలి సాయి, గంగదేవి రాజు పాల్గొన్నారు.

వేదం జీవన నాదం



వేదం... భారతీయ సనాతన ధర్మానికి మూలం. ఈ వేదమే జీవన నాదం. అలాంటి ప్రాముఖ్యం గల వేదాలను నేర్చుకోవాలంటే ఎంతో కఠోర దీక్ష. ఓర్పు అవసరం. ఓ తపస్సులా భావించాలి. బాల్యాన్ని వేద పారాయణకే కేటాయించాలి. మన ధర్మం మూలాలు భావితరాలకు అందించాలని దేవాలయాల్లో ప్రమాణాలు పెంచి భక్తులకు మెరుగైన సేవలు అందాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నాలుగేళ్లుగా నల్లగొండలో ఎస్వీ వేద పాఠశాలను నడుపుతోంది. ఈ పాఠశాలలో 100మంది విద్యార్థులు వేదాలను ఔపోసన పడుతున్నారు. మన ధర్మాన్ని నిలబెట్టడానికి కార్యోన్ముఖులవుతున్నారు. పవిత్రమైన ఈ వేద పాఠశాలపై 'ఆంధ్రజ్యోతి' కథనం..

● నల్లగొండ

- వేదంలా ఘోషిస్తున్న నీలగిరి
- ఉదయ సముద్రుడి చెంత వేద పాఠశాల
- ఔపోసన పడుతున్న విద్యార్థులు
- తీర్చిదిద్దుతున్న గురువులు
- తీరని స్థలం సమస్య

మన సనాతన ధర్మానికి వేదాలే మూలం. ఇవి శాస్త్రీయమైన, తర్క బద్ధమైన, హేతుబద్ధమైన మార్గాన్ని మానవ జాతికి నిర్దేశిస్తున్నాయి. వేలాది మంది పురుష పుంగవులు తమ వేలాది గ్రంథాల ద్వారా వేల సంవత్సరాల నుంచి సనాతన ధర్మానికి మార్గదర్శనం చేశారు. వాటిన్నటికీ మూలం వేదాలు. వేదం అంటే జ్ఞానం. 'విద్' అనే సంస్కృత ధాతువు నుంచి ఉద్భవించిన పదాలు విద్య.. వేద. "ఒక రాశిగా ఉన్న వేదాలను వేదవ్యాస మునీంద్రుడు నాలుగు భాగాలుగా అంటే రుగ్, యజుర్, సామ, అధర్వణ వేదాలుగా విభజించి నలుగురు శిష్యు లైన.. పైలుని ద్వారా ఋగ్వేదం, వైశంపాయనుడి ద్వారా యజుర్వేదం, జైమిని ద్వారా సామవేదం, సుమం తుడి ద్వారా అదర్వణ వేదం మనకు అందించారు. ఈ వేదాలు ఏ ఒక్కరో రాసినవి కావు. 200మంది రుషులు మనకు అందించిన జ్ఞానసారం.

వేదాల్లోని ప్రతి మంత్రంలో మూడు విషయాలుంటాయి.

1. రాసిన/దర్శించిన రుషి పేరు
2. ఏ చందస్సులో చెప్పబడింది.. అంటే ఎన్ని అక్షరాలున్నాయి.
3. ఏ దేవతను ఆరాధించే మంత్రం

నల్లగొండ పానగల్‌లోని శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ క్వార్టర్స్ స్థలంలో ఎస్వీ వేద పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలలో 8, 12 సంవత్సరాల కోర్సులు ఉన్నాయి. ఐదు విభాగాలుగా వీటిని నేర్పుతున్నారు.

1. కృష్ణ యజుర్వేదం
2. ఆపస్తంబస్మార్థం (పౌరోహిత్యం)
3. శైవాగమం (శివాలయంలో అర్చకత్వం)
4. పాంచరాత్రాగమనం (విష్ణాలయంలో అర్చకత్వం)
5. దివ్య ప్రబంధము



వీటిలో కృష్ణ యజుర్వేదం 12సంవత్సరాల కోర్సు. ఇది నేర్చుకోవడం క్లిష్టమైనది. మిగిలినవి ఎనిమి దేళ్ల కోర్సులు.

కృష్ణ యజుర్వేదం

వేద విభజన చేసిన వ్యాసుడి నుంచి వైశం పాయనుడు యజుర్వేదం నేర్చుకున్నాడు. వైశం పాయనుడి నుంచి యజ్ఞవల్క్యుడు తెలుసుకున్నాడు. అయితే వైశం పాయనుడికి, యజ్ఞవల్క్యుడికి ఏదో వివాదం రావడంతో యజ్ఞ వల్క్యుడు తాను నేర్చిన వేదాన్ని వదిలి వేయాల్సి వచ్చింది. మంత్రాలను కక్క వలసి వచ్చిందని, అలా కక్కిన మంత్రాలను దేవతలు తిత్తిరి పక్షుల రూపంలో వచ్చి తినేశారని ఒక కథ ప్రచారంలో ఉంది. కక్కిన మంత్రాలు నల్లగా ఉండ డంచేత వాటి సంహితకు కృష్ణ యజుర్వేదం అని పేరు వచ్చిందంటారు.

దివ్య ప్రబంధము

దక్షిణ భారతదేశానికి చెందిన 12మంది అళ్వారులు ఒక కాలానికి చెందిన వారు కాదు. ఒకే ప్రాంతానికి చెందిన వారు కాదు. ఎవరూ ఒక్కరి వద్దే నేర్చుకోలేదు. అందరిదీ ఒకేసారం. ఆ తత్వం లోపల ఇముడ్చుకోలేక బయటికి పొంగింది. అది పాటగా స్వరం నుంచి బయ టకు వచ్చింది. అది గానామృ తంగా లోకంలో ప్రవ హించింది. 12మంది అళ్వారులు ఏకకంఠంతో పాడారు. అళ్వారులు పాడిన పాటలకు 'దివ్య ప్రబంధములు' అని పేరు. వేదములు ఎంత గొప్పవో ఇవి అంత గొప్పవి.

ప్రవేశం ఇలా..

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని కీసరగుట్ట, భీమవరం, చిలుకూరు, విజయనగరం, నల్లగొండ, కోటప్పకొండలో వేద పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ ఆరు పాఠశాలల్లో ప్రవేశానికి ఒకసారి నోటిఫికేషన్ విడుదల చేస్తారు. ఈ పాఠశాలలన్నీ తిరుపతిలోని వేద పాఠశాల నుంచి పర్యవేక్షిస్తారు. 12సంవత్సరాల కోర్సు(కృష్ణ యజుర్వేద)లో చేరాలనుకునేవారు 5వ తరగతి, 8 సంవత్సరాల కోర్సులో చేరగోరు వారు ఏడో తరగతి పూర్తి చేసి ఉండాలి. నల్లగొండలోని ఎస్వీ వేద పాఠశాలలో చేరాలనుకునే విద్యార్థులు పానగల్ సమీపంలోని ఏఎం ఆర్, ఎస్ ఎల్‌బీసీ క్యాంపస్‌లో ఈ వారంలో సంప్రదించవచ్చు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం www.tirupati.org, www.tirumala.org వెబ్ సైట్లను చూడవచ్చు.

ఏడాదిలో 20 రోజులే సెలవులు

వేద పాఠశాల అకడమిక్ సంవత్సరం జూన్ ఒకటో తేదీ ప్రారంభమై మే 10తో ముగుస్తుంది. ఏడాదిలో కేవలం 20 రోజులు మాత్రమే సెలవులు ఉంటాయి. మిగతా రోజుల్లో కూడా అత్యవసరమైతే మినహా విద్యార్థులను ఇంటికి పంపరు.

సంతగా..



ఒక పాఠాన్ని ఒక్కో విద్యార్థి 10సార్లు చెప్పాలి. దీనినే సంత అంటారు. పెద్ద వాక్యాలు ఇలా సంతగా చెబితేనే నోరు తిరిగి చెప్పగలిగే నేర్పువస్తుంది. ఇలా విద్యార్థి తర్ఫీదు పొందితేనే ఈ పాఠం పూర్తయినట్లు. ఆ పాఠం కంఠస్థా నోటికి వచ్చేయాల్సిందే. ఈ సమయంలో ఏమైనా తప్పుదొర్లితే గురువులు సరి చేస్తారు. పూర్వ కాలం నుంచి ఈ వేదాల అక్షరాలు ఉచ్చారణ మారలేదు. స్వరంలో తేడా ఉండదు. గత పాఠ్యాంశాలను మర్చిపోకుండా పునఃశ్చరణ ఉంటుంది. వేదాలను అక్షరంలో స్వరంలో తేడా లేకుండా అందరూ ఏకరీతిన పలకాలి. వేదంలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత కావడం చాలా కష్టం. అకాడమిక్ ఇయర్‌లో ఏ ఒక్కరి, ఇద్దరికో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులవుతారు. మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికి దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఉద్యోగాలకు అధిక ప్రాధా నం ఉంటుంది. మిగిలిన విద్యార్థులు స్వయంగా అర్చక, పౌరోహిత్య ఉపాధి మార్గాలను వెదుక్కోవాల్సి ఉంటుంది. వేదం చదివిన విద్యార్థులకు అమెరికా లాంటి దేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలున్నాయి.

ఆంగ్ల భాషను ప్రవేశపెడుతున్నాం



వేదం నేర్చుకున్న విద్యార్థులు బయటికి వెళ్లినా ఉద్యోగ, వ్యవహార విషయంలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆంగ్ల భాషను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టే ఆలోచనలో ఉన్నాం. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఒక్కొక్కరు రెండు పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏడు వేద పాఠశాలల్లో కామన్ పరీక్షా పేపర్లు ప్రవేశ పెట్టాలనే ఆలోచనలో టీటీడీ ఉంది. ధారణ, ఉచ్చారణ పాటు రాత పరీక్ష కూడా ఉంటుంది. బయటి నుంచి పేపర్ వస్తుంది. పాఠ్యాంశంలో ఎక్కడి నుంచైనా ప్రశ్నలు అడగవచ్చు. విద్యార్థులకు ఎంతో ఓపికగా వేద పాఠాలు నేర్పుతున్నాం. వేద పాఠశాలకు స్థలం సమస్యతో పాటు కొన్ని మౌలిక సౌకర్యాల కొరత ఉంది. దాతలు ముందుకు రావాలి.

● డి.వేణుగోపాల్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్

పూర్తిగా ఉచితం

విద్యార్థులకు దుప్పటి, దుస్తులు ఉతుక్కునే సబ్బు, స్నానం చేసే సబ్బు, తలస్నానానికి షీకాయ పౌడరు/షాంపు, తలంటు ఆయిల్ ఉచితంగా ఇస్తారు. ఇక్కడ వసతి, భోజనం కూడా ఉచితమే. ఉచితంగా వైద్యం చేయిస్తారు.

డబ్బు డిపాజిట్..

వేద పాఠశాలలో చేరిన ఒక్కో విద్యార్థి పేరు మీద ప్రభుత్వం డబ్బు డిపాజిట్ చేస్తుంది. 12సంవత్సరాల కోర్సులో చేరిన విద్యార్థికి రూ.3లక్షలు, 8 సంవత్సరాల వ్యవధిగల కోర్సులో చేరిన విద్యార్థికి రూ.లక్ష చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేస్తుంది. ఈ మొత్తాన్ని కోర్సు పూర్తయిన అనంతరం వడ్డీ సహా విద్యార్థికి అందజేస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత బాహ్య ప్రపంచంలోకి వచ్చిన విద్యార్థులు ఆర్థిక అవసరాలకోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతోనే ఈ డిపాజిట్ పథకాన్ని ప్రవేశపెట్టారు.

10నుంచి 14ఏళ్ల పిల్లలకు మాత్రమే

వేదం నేర్పడానికి 10నుంచి 14సంవత్సరాల పిల్లలకే అడ్మీషన్ ఇస్తారు. పిల్లవాడి ఉచ్చారణను పరీక్షించి వేదం చదవడానికి పనికివస్తాడని నిర్ధారించుకున్న తర్వాతే వేద పాఠశాలలో చేర్పించుకుంటారు.

సమస్యలతో సహవాసం

నల్లగొండ పానగల్‌లో ఎస్ఎల్‌బీసీ లెఫ్ట్ కెనాల్ క్వార్టర్స్ ప్రాంగణంలో వేద పాఠశాల ఉంది. ఇక్కడి పాత భవనాలను వేద పాఠశాలకు ఉపయోగిస్తున్నారు. ఇవి అంత సౌకర్యవంతంగా లేవు. వర్షం పడితే కురుస్తున్నాయి. మరుగుదొడ్లు కూడా సరిపోను లేవు. తాగునీటి కోసం కిలోమీటర్ దూరం వెళ్లాల్సి వస్తోంది.




వేద పాఠశాల గురువులతో విద్యార్థులు



వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం

నెలలో ఐదు రోజులు సగం రోజు సెలవు ఇస్తారు. ఈ సమయంలో వ్యక్తి గత పనులు దుస్తులు ఉతుక్కోవడం, పుస్తకాలకు అట్టలు వేసుకోవడం వంటి పనులను చక్కబెట్టుకోవాలని చెబుతారు. ఈ సమయలో తల్లిదండ్రులు వేద పాఠశాలకు రావచ్చు. మిగిలిన రోజుల్లో సాయంత్రం ఆటలకు కేటాయించిన సమయంలో కూడా తల్లి దండ్రులు కలవవచ్చు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా పాఠశాలలో భోజన వసతి కల్పిస్తారు. విద్యార్థులు అనారో గ్యం బారిన పడితే గురువు/అటెండరు పర్యవేక్షణలో ఆ విద్యార్థిని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సకోసం అందిస్తారు.




స్థలం సమస్య

ప్రస్తుతం పాఠశాల నడుస్తున్న స్థలాన్ని ఉచితంగా ఇస్తే తరగతి గదులు, వసతిగృహం, సిబ్బంది క్వార్టర్స్ నిర్మించడానికి టీటీడీ సిద్ధంగా ఉంది. వేద పాఠశాలకు 10ఎకరాలు అవసరమని ప్రతిపాదనలు పంపగా, సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు ఆమోదంతో ఐదెకరాలు ఇవ్వడానికి ఇరిగేషన్ ప్రిన్సిపల్ కార్యదర్శి అంగీకరించారు. ఆ తర్వాత మూడు ఎకరాలకు కుదించారు. ఈ మూడు ఎకరాల్లో ఒక ఎకరంలో పాఠశాల భవనాలు, మరో ఎకరంలో వసతిగృహం, మరో ఎకరం ఆట స్థలానికి కేటాయించనున్నారు. ఈ మూడు ఎకరాల స్థలం ఇవ్వడానికి 2016 నవంబరులో ప్రభుత్వం అనుమతి కూడా ఇచ్చింది. భూవిస్తీర్ణ ప్రతిపాదనలు మారిన ప్రతిసారి కొత్తగా సర్వే చేయాల్సివస్తోంది. వీటి నివేదికలు అందడం ఆలస్యమవుతోంది. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించలేదన్న చందంగా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లోనే చిన్న చిన్న సాంకేతిక కారణాలతో టీటీడీకి స్థలం ఇవ్వడానికి అడుగు ముందుకుపడడం లేదు. కలెక్టర్ చొరవతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది. స్థలాన్ని అప్పగించనందున ప్రస్తుతం వేద పాఠశాల నడుస్తున్న భవనాలకు మరమ్మతు చేయించడానికి టీటీడీ వెనుకంజ వేస్తోంది. అత్యవసర పనులకోసం దాతల సహకారం తీసుకుంటున్నారు. స్థలాన్ని వీలైనంత తొందరగా టీటీడీకి బదలాయించితే అంతే వేగంగా వేద పాఠశాల రూపురేఖలు మారనున్నాయి.











ఎస్వీ వేద పాఠశాలలో ఉదయం 5గంటల నుంచే విద్యార్థుల దినచర్య ప్రారంభమవుతుంది. కాలకృత్యాలు తీర్చుకుని సంధ్యావందనం చేస్తారు. ఆరు గంటలకు శ్రీవేంకటేశ్వర సుప్రభాతం చెబుతారు. విద్యార్థులతో చెప్పిస్తారు. ఆపై గ్లాసు పాలు ఇస్తారు. 6.40నుంచి 8.00గంటల వరకు స్టడీ అవర్ ఉంటుంది. ఈ సమయంలో సొంతంగా చదువుకోవాలి. రెండు రోజుల క్రితం నేర్పిన పాఠాల పర్యవేక్షణ గురువు పర్యవేక్షణలో పునఃశ్చరణ చేస్తారు. 8.00 - 8.30 మధ్య మితాహారం పెడతారు. 8.10-8.45మధ్య అసెంబ్లీ.

దినచర్య ప్రారంభమవుతుందిలా...

8.45నుంచి 11.45వరకు మూడు గంటలు తరగతులు ఉంటాయి. పెద్ద పాఠాలైతే రెండు గంటలు, చిన్న పాఠాలైన గంట వ్యవధి బోధన ఉంటుంది. 11.45నుంచి అర గంట సంధ్యావందనం చేయిస్తారు. 12.15నుంచి ఒంటి గంట వరకు లంచ్ బ్రేక్..నాలుగు రకాల కూరగాయలతో సాత్విక ఆహారం పెడతారు. మధ్యాహ్నం ఒంటి గంటనుంచి సాయంత్రం 4గంటల వరకు 3గంటల పాట తరగతులు ఉంటాయి. నాలుగు గంటలనుంచి 6గంటల వరకు ఆటవిడుపు. విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారమ్స్ వంటి ఆటలకు ప్రాధాన్యం ఇస్తారు. 4 నుంచి సాయంత్రం 4.30గంటల వరకు స్నాక్స్ ఇస్తారు. 5.30-6-30 మధ్య కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత సంధ్యావందనం చేయిస్తారు. సాయంత్రం 6.30-7.45వరకు స్టడీ అవర్ ఈ సమయంలో ఉదయం నేర్చుకున్న సంస్కృత పాఠ్యాంశంలోని అర్థాలను తెలుసుకుంటారు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
   ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
   సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
   ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
   సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
   ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
   ఎ) నిద్ర రావడానికి
   బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
   సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
   డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
   ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
   సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
   ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
   సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
   ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
   సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
   ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
   సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
   ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
   సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
    ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
    ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
    సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
    ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
    ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
    బి) శుద్ధి చేసిన ఈథనోల్
    సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
    డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
    ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
    ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
    సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
    ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
    సి) సోడియం కార్బొనేట్
    డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
    ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
    సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
    ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
    సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
    ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
    సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
    ఎ) మీథేన్
    బి) సల్ఫర్ డై ఆక్సైడ్
    సి) కార్బన్ డై ఆక్సైడ్
    డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
    ఎ) ఫేహ్లింగ్ బి) టోలెన్స్
    సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
    ఎ) పొటాషియం సల్ఫేట్
    బి) పొటాషియం బ్రోమైడ్
    సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
    ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
    ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
    సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
    ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
    సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
    ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
    సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
    ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
    సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
    ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
    సి) అల్యూమినియం సల్ఫేట్
    డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
    ఎ) సున్నం బి) అల్యూమినియం
    సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
    ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
    సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
    ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
    సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
    ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
    సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
    ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
    సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
    ఎ) Lyrergic Acid di ethylamide
    బి) Lithium - Sodium devices
    సి) Lanthamide Series diatoms
    డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
    ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
    సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
    ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
    సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
    ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
    సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
    ఎ) మిథైల్ ఆల్కహాల్
    బి) టెట్రా ఈథైల్ లెడ్
    సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
    ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
    బి) వర్ణరహితం
    సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
    డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
    ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
    సి) గుడ్డులోని తెల్లసొన
    డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
    ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
    బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
    సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
    డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
    ఎ) జింక్, సల్ఫర్
    బి) పొటాషియం - పాదరసం
    సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
    1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
    3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
    పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
    ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
    సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
    ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
    సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
    ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
    సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
    ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
    సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
    ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
    సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
    ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
    సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
    ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
    సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
    ఎ) తేమకారిణి బి) సువాసనలు
    సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

మొత్తం ఖాళీలు: 79

విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19

అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.

వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.

వేతనం: నెలకు రూ.67,700

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21

చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083

వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్

క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా

అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.

వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 12

పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1

అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

వెబ్‌సైట్: www.nhdcindia.com



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1.BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్




యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ :
1. BLOW 2. HERO 3. WEST

నేడే బ్రహ్మాండమైన విడుదల



- మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
- కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
కాప్రా 10.40,1.25,4.30,10.30
దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
- ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
షా షహెన్‌షా – చింతల్
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 8.45,8.45,11.30, 11.45,2.45,4.00,5.15,7.45,9.45,11.00
PVR 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR 10.10,1.20,4.20,7.50,11.00
PVR 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
10.00,1.00,4.10,7.15,10.25
ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI ఎ/సి - 10.40,4.40,10.50
Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
10.50,1.50,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
Cinetown సినీటౌన్ – మియాపూర్
MULTIPLEX 10.45,1.45,4.45,10.30
- హన్మకొండ 10.30,4.25,10.15
- నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 – నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

శ్రీమయూరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్మోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,10.30,11.30,2.15,5.00,7.45,8.15,10.30

PVR Cinemas Inorbit Mall 10.30,1.35,4.20,7.05,10.10

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR Cinemas Central Mall 10.55,2.00,4.25,7.15,10.25

PVR Cinemas Froum Mall 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas Ameerpet - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis Kukatpally - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - Malkajgiri - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis Attapur - 10.10,1.10,4.10,7.10,10.10

Asian SPR Multiplex Kukatpally 10.25,4.20,7.40,10.20

Asian Cinemas Attapur 10.25,1.20,1.40,4.15,7.15,10.15

Asian Radhika Movieplex 10.30,4.20,7.20,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

Miraj - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK Multiplex L.B.Nagar 10.45,4.15,7.15,10.15

Asian Cinemas 10.40,1.40,4.35,4.45,7.30,10.25

Geetha Asian 10.35,1.25,4.20,7.20,10.20

SVC కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 Cinemas 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

నేడే బ్రహ్మాండమైన విడుదల



PRASADS 8.45,12.00,2.30,3.15,6.30,9.45,10.45

PVR INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

SVC సంగీత - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00


కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15,6.15
PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
BIG Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.00,8.00
Cinépolis CCPL - MALKAJGIRI సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00

SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI SECUNDERABAD టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
MIRAJ CINEMAS మీరాజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX GVK One Mall జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX M.P. Mall ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN GPR MULTIPLEX KUKATPALLY జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN CINEMAS ATTAPUR - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA రాధికా ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN SHIVA GANGA ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి మూవీమ్యాక్స్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళి డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ

శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

నిర్వాసితులను ఆదుకున్నాకే పనులు చేపట్టాలి

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రెడ్డి

తుర్కపల్లి : వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న గంధమల్ల ప్రజలకు దారి చూపించాకే రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతురి శ్రీధర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన భూ నిర్వాసితుల యొక్క సమస్యలను తెలుసుకోవడానికి పార్టీ మండల నాయకులతో కలసి గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో రిజర్వాయర్ తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వం రిజర్వాయర్ నిర్మించాలనుకుంటే భూనిర్వాసితులకు భూమికి భూమి ఇవ్వాలని, ఇంటికో ఉద్యోగం కల్పించాలన్నారు. అంతే గాకుండా ప్రభుత్వం ఇచ్చే పరిహారం


భూ నిర్వాసితులతో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

భూ నిర్వాసితులను మెప్పించే విధంగా ఉండాలన్నారు. భూనిర్వాసితులకు తెలియకుండా బలవంతంగా భూసేకరణ చేయాలని చూస్తే మాత్రం బీజేపీ వారికి అండగా ఉండి వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తుందన్నారు. ఆయన వెంట బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు బానోతు చత్రనాయక్, నాయకులు లక్ష్మీనారాయణ, బానోతు నరేందర్‌నాయక్, నర్సింహ యాదవ్, రంగ రాముగౌడ్, జక్కుల నర్సింహ, భాస్కర్, ఆంజనేయులు, గోపాల్ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులతో అధిక దిగుబడులు

భువనగిరి రూరల్ : సస్యరక్షణ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని రాష్ట్ర ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్రేమ్‌సింగ్ సూచించారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలోని రైతు డాక్టర్ అమరేందర్‌గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో మామిడి పంటల సాగుపై రైతులకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కొమ్మల కత్తిరింపు, కాయల నాణ్యతపై అవగాహన కల్పించారు. అదే విధంగా మామిడి చెట్ల మధ్యలో గడ్డిసాగు చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. పశుగ్రాసం పెంపుతో పాడి గేడెలకు పశుగ్రాసం సౌకర్యం కలుగుతుందని పాల ఉత్పత్తులు పెంపొందించుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి సురేష్, ఏడీలు కృష్ణవేణి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ హయాంలో ప్రతీ రోడ్డుకు మహర్దశ : ఎంపీపీ


విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీపీ తిరుపతిరెడ్డి

బొమ్మలరామారం : టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతీ రోడ్డుకు మహర్ధశ కలుగుతుందని ఎంపిపి బొల్లంపల్లి తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గూదె బాలనర్సింహ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్నారు. ప్రతీ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. రోడ్ల అభివృద్ధిలో భాగంగా మండలంలోని చీకటి వమామిడి నుంచి మూడు చింతలపల్లి వరకు రూ.9కోట్ల60 లక్షలు తుర్కపల్లి నుంచి కీసర వరకు 3 కోట్లు, మునీరాబాద్‌కు సీసీ రోడ్ల కోసం నిధులు మంజూరయాయ్యరన్నారు. కోరిన వెంటనే నిధు లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మర్రి కృష్ణారెడ్డి, గండి మహేశ్, నాగిరెడ్డి లక్ష్మారెడ్డి, తూడి నాగయ్య, ఎలబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై విచారణ

మోటకొండూర్ : మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో వలిగొండ ఎంపీడీవో విజయ్‌నాయక్ గురువారం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు అందుబాటులో రికార్డులను పరిశీలించి మిగతా రికార్డులను ఈ నెల 18వ తేదీన అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అన్ని రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించాక విచారణ నివేదికను కలెక్టర్‌కు అందిస్తామన్నారు. ఆయన వెంట వలిగొండ ఈవోపీఆర్డీ పద్మ, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, యాదగిరిగుట్ట ఈవోపీఆర్డీ నర్సయ్య, గ్రామ సర్పంచ్ కొంతం లక్ష్మీమోహన్‌రెడ్డి, ఫిర్యాదుదారులు ఎంపిటీసి బుగ్గ పర్వతాలు, నర్సింగ్‌యాదవ్, రఘురాంరాజు పాల్గొన్నారు.

ఎస్‌పీఎం కార్మికులను రెగ్యులర్ చేయాలి


దీక్షలో మాట్లాడుతున్న పోతంశెట్టి

భువనగిరి టౌన్ : ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల ఎస్‌పీఎం కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. భువనగిరిలో చేపట్టిన కార్మికుల దీక్షలకు గురువారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికుల శ్రమను ట్రాన్స్‌కో యాజమాన్యం దోచుకుంటోందన్నారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్ర వెంకట్‌రెడ్డి, సుక్క మల్లేశ్, అంజయ్య, కె రమేశ్, వెంకటేశ్, రవి, బర్రె నరేష్, ఇఫ్తేకార్, అనిల్ పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదు

తుర్కపల్లి : ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్‌గౌడ్‌పై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సూరాబాయ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాదాపూర్ సెక్టర్ పరిధిలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న తనపై వేధింపులకు పాల్పడడంతో పాటు కులం పేరుతో దూషించి తన ఉద్యోగం పోవడానికి ఎంపీపీనే కారణమంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అతడిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

20

యాదాద్రి
భువనగిరి

శుక్రవారం 11 ఆగస్టు 2017

స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అధికారులతో కలెక్టర్ అనితా రామచంద్రన్ సమీక్ష



స్వాతంత్ర్య వేడుకలపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : జిల్లాల పునర్విభజన తర్వాత తొలిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా అధికారులతో ఏర్పాట్లపై గురువారం ఆమె సమీక్షించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వేడుకల నిర్వహణకు వేదిక సైజు, ఎత్తులో తగు మార్పులు చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. ఆవరణలో పారిశుధ్యం, తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డీఈవోను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రదర్శిస్తూ శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమం జరిగే ఆవరణలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో భువనగిరి డీసీపీ పి.యాదగిరి, ట్రైనీ ఐఏఎస్ ఆలె ప్రియాంక, డీఆర్వో మహేందర్‌రెడ్డి, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ కె.వెంకటరెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌పై

అవగాహన తరగతులు

భువనగిరి టౌన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పరిశోధనను ఆసక్తిని వెలికితీసే లక్ష్యంతో నిర్వహించనున్న 25వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌పై జిల్లా స్థాయి అవగాహన తరగతులు గురువారం భువనగిరిలో ప్రారంభమయ్యాయి. జిల్లా సైన్స్, గణిత ఉపాధ్యాయులు పాల్గొంటున్న సదస్సులో వివిధ అంశాలపై జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రఘురాంరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, ఎన్‌సీఎస్ కో-ఆర్డినేటర్లు చింతమల్ల భరణికుమార్, నర్సింహాచారి అవగాహన కల్పించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం రానున్న వినాయక నవరాత్రోత్సవాల్లో మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని, ఈ మేరకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మట్టి విగ్రహాల తయారీ, సహజ రంగుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్‌టీ జిల్లా అధ్యక్షులు బుస్సా రమేశ్, శిక్షకులు వెంకటేశం, రమేశ్, భారతీ, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలతో విద్యార్థులు

మూసీలో వరదతో నిలిచిన బ్రిడ్జి నిర్మాణ పనులు

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండలం మానాయకుంట, శాలిగౌరారం మండలం గురజాల గ్రామాల మధ్య మూసీనదిపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు భారీ వర్షం కారణంగా నిలిచిపోయాయి. రెండు రోజులుగా హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో మూసీ నదిలో నీటి ప్రవాహం బాగా పెరగడంతో బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడింది. మూసీలో నీటి ప్రవాహం తగ్గిన తర్వాత పనులు చేపడతామని కాంట్రాక్టర్ తెలిపారు.



నీటిలో మునిగిన పిల్లర్లు

ఐసీడీఎస్ కార్యాలయం తనిఖీ



స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

భువనగిరి టౌన్ : మునిసిపల్ కాంప్లెక్స్‌లోని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ కార్యాలయాన్ని కలెక్టర్ అనితా రాంచంద్రన్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఇతర కార్యక్రమాలకు వెళ్తూ మార్గమధ్యలోని సంక్షేమ కార్యాలయానికి కలెక్టర్ అకస్మాత్తుగా వెళ్లారు. అనుకోకుండా వచ్చిన కలెక్టర్‌ను చూసిన పీడీ శారదతో పాటు సిబ్బంది అందరూ అవాక్కయ్యారు. వచ్చిన వెంటనే అటెండెన్స్ రిజిస్టర్ ఆధారంగా సిబ్బంది హాజరును పరిశీలించారు. కార్యాలయ నిర్వహణ తీరుపై ఆరా తీశారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు, వికలాంగులకు చేయుతనిస్తున్న తీరుపై సమీక్షించారు. వికలాంగులకు అందివ్వాల్సిన ఉపకరణాలు కార్యాలయంలో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది సకాలంలో కార్యాలయానికి హాజరు కావాలని, చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యాలయ నిర్వాహణ తీరుపై పీడీని కలెక్టర్ ప్రశంసించారు. కాగా కలెక్టర్ అకస్మిక తనిఖీతో అదే సముదాయంలో ఉన్న మునిసిపల్ కార్యాలయ సిబ్బందితో పాటు మరో 10 జిల్లా కార్యాలయాల సిబ్బంది అప్రమత్తమయ్యారు.

దక్షిణాది రాష్ట్రాల ఎన్నికల వర్క్‌షాప్‌కు

కలెక్టర్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : భారత ఎన్నికల కమిషన్ ఈనెల 11న చెన్నైలో నిర్వహిస్తున్న దక్షిణాది రాష్ట్రాల ఎన్నికల నిబంధనలు, నియామవళిపై జరుపుతున్న వర్క్‌షాపుకు హాజరుకావడానికి కలెక్టర్ అనితా రామచంద్రన్ వెళుతున్నారు. దక్షిణాదికి చెందిన 8 రాష్ట్రాలకు చెందిన జిల్లా ఎన్నికల అధికారులతో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. ఒక్క రోజు జరిగే ఈ వర్క్‌షాపులో ఆమె పాల్గొననున్నారు.

డ్రగ్స్ వ్యసనం అతి ప్రమాదకరం : డీఆర్వో మహేందర్‌రెడ్డి

భువనగిరి టౌన్ : డ్రగ్స్ వ్యసనం అతి ప్రమాదకరమని జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.మహేందర్‌రెడ్డి అన్నారు. భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ, పీజీ కళాశాలలో 'మత్తు పదార్థాల వాడకం - వాటి ప్రభావాలు' అనే అంశంపై గురువారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకే బానిసగా ఉండాలని, డ్రగ్స్ తదితర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ నేటి యువతకు ముప్పుగా మారాయని, డ్రగ్స్ వినియోగిస్తే భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. డ్రగ్స్‌ను సరఫరా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాలయాల్లో నూతన వ్యక్తుల కదలికలు, విద్యార్తుల ప్రవర్తనపై యాజమాన్యాలు నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. వ్యాసరచణ, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లెక్చరర్లు డాక్టర్ ఎన్.శ్రీనివాస్, జి.స్నేహలత, డాక్టర్ జి.జగన్నాథం, డాక్టర్ జి.రమేశ్, కె.కిష్టయ్య, ఎం సుధా, కనక బాలరాజు, బి పాండురంగం, వసీమా, సుమలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు



మాట్లాడుతున్న డీఆర్వో మహేందర్‌రెడ్డి

నదులను సంరక్షించాలి

● కృష్ణా నది పరిరక్షణ కమిటీ సభ్యుడు సత్యనారాయణ ● నదులను తోడితే మనుషుల రక్తం పీల్చినట్లే



సాగర్‌కు చేరుకున్న యాత్ర

నాగార్జునసాగర్ : నదుల సంరక్షణ అందరి బాధ్య తని కృష్ణా నది పరిరక్షణ కమిటీ సభ్యుడు బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు.ఈ నెల 1న హంసల దీవి నుంచి ప్రారంభమైన కృష్ణానది పరిరక్షణ కమిటీ యాత్ర గురువారం సాగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ యాత్ర ప్రకాశం బ్యారేజ్, పులిచింతల, సాగర్, శ్రీశైలం మీదుగా బీజాపూర్ చేరుకుంటుందన్నారు. నదులు నాశనం కావడానికి ముఖ్య కారణం ఇసుకను తోడేయడమేనన్నారు.కాసులకు కక్కుర్తిపడి రాజకీయ నా యకుల అండదండలతో నదుల్లో ఇసుకను పునాది వరకు తోడుతున్నారన్నారు. నదుల్లో ఇసుక కోసం తవ్వకాలతో భూగర్భజాలాలు ఇంకిపోతాయన్నారు. కృష్ణానదిని కాపాడుకోవాల్సిన బాధ్యత కర్ణాటక, మహా రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై ఉంద న్నారు. నదుల్లో ఇసుకను తవ్వడం అంటే మనిషి శరీరంలో రక్తాన్ని తీసినట్టేనన్నారు. ఈ యాత్ర ఈ నెల 15 వరకు కొనసాగుతుందన్నారు. మహాబలేశ్వరం నుంచి మరో యాత్ర బయలు దేరిందని, అంతా 15వ తేదీన బీజాపూర్‌కు చేరుకుంటామన్నారు. కార్యక్రమంలో కమిటీసభ్యులు అజ్జ శివ కుమార్, మట్టిమనిషి పాండురంగారావు, దొండ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.